సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

జాతీయ తెలుగు దినపత్రిక

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 852 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | ఆదివారం 12-07-2026

## ప్రభుత్వ ఆస్పత్రులకు లంచాల రోగం



❄లంచం ముట్టజెబితేనే స్ట్రెచర్, వీల్‌చైర్ దొరికేది

❄రక్త పరీక్షలు, డయాలసిస్ టెస్టులు అన్నీ లంచాల మీదనే

❄మార్చురీ నుంచి శవం బయటకు రావాలన్నా లంచమే

❄లంచం ఇవ్వనిదే మహాప్రస్థానం వాహనం టైర్ కదలదు

తాడేపల్లి: కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ ఆస్పత్రులకు లంచాల రోగం పట్టుకుందని, ఆస్పత్రిలో ఏ పని జరగాలన్నా లంచం ఇవ్వనిదే పని జరగడం లేదని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ మిగతా 2లో

## మత ఘర్షణలకు వైసీపీ కుట్ర చేస్తోంది



❄రాష్ట్రంలో మత ఘర్షణలను రెచ్చగొట్టి శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుట్రలు పన్నుతోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ ఆరోపించారు.

❄ఈ కుట్రల వెనుక "తాడేపల్లి ప్యాలెస్" స్క్రిప్ట్ ఉందని వ్యాఖ్యానించారు.

❄జోసెఫ్ రావణ్, జడా శ్రావణ్ కుమార్, నటుడు ప్రకాష్ రాజ్‌లు వైసీపీ ఏజెంట్లుగా పనిచేస్తున్నారని మంత్రి ఆరోపించారు.

రాష్ట్రంలో మత ఘర్షణలను రెచ్చగొట్టి శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుట్రలు పన్నుతోందని రాష్ట్ర పర్యాటక, మిగతా 2లో

## ఆ హంతకుడికి జగన్‌కి
# దగ్గరి పోలికలు ఉన్నాయి

★వైసీపీకి రాజకీయ పార్టీ లక్షణాలు లేవన్న సీఎం చంద్రబాబు

★గొడ్డలి, ఫేక్ ప్రచారమే ఆ పార్టీ ప్రధాన అస్త్రాలని విమర్శ

★కడప స్టీల్ ప్లాంట్ పేరుతో లక్షల కోట్ల సంపద ఆవిరైందని ఆరోపణ

★తెలంగాణ ఆరు హత్యల హంతకుడి మనస్తత్వానికి, జగన్ వైఖరికి దగ్గరి పోలికలున్నాయని వ్యాఖ్య

★సామాజిక మాధ్యమాల్లో ఫేక్ పోస్టుల కట్టడికి టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తామని వెల్లడి

★వైసీపీకి ఒక రాజకీయ పార్టీకి ఉండాల్సిన లక్షణాలు ఏమాత్రం లేవని, అదొక గొడ్డలి పార్టీ అని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

★గొడ్డలి, ఫేక్ ప్రచారమే ఆ పార్టీ అస్త్రాలని, వారి చరిత్ర మొత్తం రక్త చరిత్రేనని విమర్శించారు.

★గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై చంద్రబాబు తీవ్రంగా స్పందించారు.

★కడప స్టీల్ ప్లాంట్ పేరుతో ఒక వ్యక్తి అవినీతి దాహానికి లక్షల కోట్ల విలువైన సహజ సంపద ఆవిరైందని ఆరోపించారు.

**జగన్‌ది 'హిట్ అండ్ రన్' మనస్తత్వం**

**ఒక వ్యక్తి దాహానికి లక్షల కోట్ల సంపద ఆవిరి**

**హిట్, రన్ అండ్ ఎస్కేప్ వారి నైజం**



వైసీపీకి ఒక రాజకీయ పార్టీకి ఉండాల్సిన లక్షణాలు ఏమాత్రం లేవని, అదొక గొడ్డలి పార్టీ అని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గొడ్డలి, ఫేక్ ప్రచారమే ఆ పార్టీ అస్త్రాలని, వారి చరిత్ర మొత్తం రక్త చరిత్రేనని విమర్శించారు. తెలంగాణలో ఆరుగురిని కిరాతకంగా హత్య చేసిన హంతకుడి మనస్తత్వానికి, జగన్ వైఖరికి చాలా దగ్గరి పోలికలు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వహించారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. కడప స్టీల్ ప్లాంట్ పేరుతో ఒక వ్యక్తి అవినీతి దాహానికి లక్షల కోట్ల విలువైన సహజ సంపద ఆవిరైందని ఆరోపించారు. మిగతా 2లో

## రష్యా చమురు కొంటే 500 శాతం సుంకం

●ట్రంప్ ప్రభుత్వంతో ఒప్పందానికి వచ్చిన సెనెటర్లు

●రష్యా యుద్ధానికి ఆర్థికంగా అండగా నిలుస్తున్న దేశాలే లక్ష్యమని వెల్లడి

●ఈ బిల్లు అమల్లోకి వస్తే భారత్‌పై తీవ్ర ప్రభావం



రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న దేశాలకు అమెరికా గట్టి హెచ్చరిక పంపే దిశగా అడుగులు వేస్తోంది. ఇందుకోసం కొత్త ఆంక్షల బిల్లును తీసుకురానుంది. మిగతా 2లో

## ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే చూస్తూ ఊరుకోం

●అమెరికా, ఇరాన్ మధ్య మళ్లీ భగ్గుమన్న ఉద్రిక్తతలు

●కాల్పుల విరమణ ముగిసిపోయిందన్న ట్రంప్

●ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే ప్రతిచర్య తప్పదని అమెరికాకు ఇరాన్ హెచ్చరిక



అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తారస్థాయికి చేరాయి. ఇరాన్‌తో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిపోయిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మిగతా 2లో

## పునర్వినియోగ బూస్టర్ అభివృద్ధిలో చైనా విజయం

●అంతరిక్ష ప్రయోగాల్లో చైనా అరుదైన ఘనత సాధించింది.

●ఎలాన్ మస్క్ కంపెనీ స్పేస్--ఎక్స్ తరువాత మళ్లీమళ్లీ వాడగల రాకెట్ బూస్టర్లను అభివృద్ధి చేయగలిగింది.



అంతరిక్ష ప్రయోగాల్లో చైనా అరుదైన ఘనత సాధించింది. ఎలాన్ మస్క్ కంపెనీ స్పేస్--ఎక్స్ తరువాత మళ్లీమళ్లీ వాడగల రాకెట్ బూస్టర్లను అభివృద్ధి చేయగలిగింది. మిగతా 2లో

## విజయవంతంగా ముగిసిన మంత్రి నారా లోకేశ్ దక్షిణ కొరియా పర్యటన

**"సియోల్... అంతవరకు కమ్సహమ్నిదా" ?**

●'పల్లి పల్లి' స్ఫూర్తితో వేగంగా చర్చలు జరిపామన్న లోకేశ్

●ఏపీకి పెట్టుబడులే లక్ష్యంగా సాగిన వారం రోజుల భేటీలు

●సహకరించిన వారికి 'కమ్సహమ్నిదా' అంటూ కొరియన్ భాషలో కృతజ్ఞతలు



ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ తన దక్షిణ కొరియా పర్యటనను విజయవంతంగా ముగించుకున్నారు. వారం రోజుల పాటు సియోల్‌లో జరిగిన ఈ పర్యటనలో రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో పలువురు పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ పర్యటన ముగిసిన సందర్భంగా ఆయన సోషల్ మీడియాలో మిగతా 2లో

## ఏఐ వచ్చినా.. యుద్ధంలో గెలిచేది సైనికులే



ఏఐతోనే భవిష్యత్ యుద్ధాలు: రాజ్‌నాథ్ సింగ్

విశాఖలో ఐఎన్ఎస్ మహేంద్రగిరి నౌకాదళంలోకి ప్రవేశం

సంప్రదాయ, ఆధునిక సైనిక శక్తి మధ్య సమతుల్యం అవసరం

యుద్ధనౌకల నిర్మాణంతో దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు

'మారిటైమ్ ఇండియా విజన్ 2030'తో ప్రపంచ హబ్‌గా భారత్

సముద్ర రక్షణలో విశాఖపట్నం ఒక బలమైన శక్తిగా నిలిచిందని మిగతా 2లో

## చంద్రబాబు కేబినెట్ మీటింగులు
# ప్రజా సంక్షేమం కోసం కాదు

**బినామీల భూపందేరం కోసమే**

●99 పైసలు, రూపాయికే వేల కోట్ల ఖరీదైన భూములు సంతర్పణ.

●లక్షలాది ఉద్యోగాలొస్తాయని భారీ ప్రచారం

●ఉద్యోగ, ఉపాధి కల్పనపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా?



విశాఖపట్నం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగే కేబినెట్ సమావేశాలు ప్రజా సక్షేమం కోసం కాకుండా, కేవలం తమ బినామీలకు ప్రభుత్వ భూములను కట్టబెట్టడానికే పరిమితమయ్యాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ గోదావరి జిల్లా ప్రాంతీయ మిగతా 2లో

## హెలికాప్టర్ ఆపితే.. రైల్లో వస్తారు



❖జగన్ భీమవరం పర్యటనను కూటమి ప్రభుత్వం అడ్డుకోలేదన్న పేర్ని నాని

❖హెలిప్యాడ్‌కు పర్మిషన్ ఇవ్వకపోతే జగన్ రైలు ఎక్కైనా వస్తారని వ్యాఖ్య

❖ఆక్వా రైతుల సమస్యలను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శ

ఆక్వా రైతుల సమస్యలపై వైసీపీ అధినేత జగన్ చేపట్టబోయే భీమవరం పర్యటనను కూటమి ప్రభుత్వం మిగతా 2లో

## రెండు భుజాలకీ
# రొటేటర్ కఫ్ ఇంజ్యూరీస్

➤పదేళ్ళ నుంచి నొప్పి భరిస్తూ...

➤2016లో తగిలిన గాయాలకు తోడు... పోరాట యాత్ర నుంచి గత ఎన్నికల ప్రచారం వరకూ పార్టీ శ్రేణులు, అభిమానులు చేతులుపట్టి లాగడంతో తీవ్రమైన రొటేటర్ కఫ్ ఇంజ్యూరీస్.

➤రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ కి శనివారం ఉదయం ముంబయిలో శస్త్ర చికిత్స జరిగింది

➤ఆయన రెండు భుజాలకు రొటేటర్ కఫ్ ఇంజ్యూరీస్ తీవ్రంగా ఉన్నాయి.

➤ఇటీవల వైద్య పరీక్షలు నిర్వహించినప్పుడు- వీలైనంత త్వరగా శస్త్ర చికిత్స అవసరమని వైద్య నిపుణులు స్పష్టం చేశారు.

➤అప్పటికే పవన్ కళ్యాణ్ నిర్వహించాల్సిన అధికారిక కార్యక్రమాలు నిర్ణయం అయినందున వాటిని ముగించుకొన్న తరువాత శస్త్ర చికిత్స చేయించుకొంటాను అని పవన్ కళ్యాణ్ వైద్యులకు తెలియచేశారు.

**తొలుత కుడి భుజానికి శస్త్ర చికిత్స**

**మూడున్నర గంటలపాటు శస్త్ర చికిత్స**



2016లో తగిలిన గాయాలకు తోడు... పోరాట యాత్ర నుంచి గత ఎన్నికల ప్రచారం వరకూ పార్టీ శ్రేణులు, అభిమానులు చేతులుపట్టి లాగడంతో తీవ్రమైన రొటేటర్ కఫ్ ఇంజ్యూరీస్.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ కి శనివారం ఉదయం ముంబయిలో శస్త్ర చికిత్స జరిగింది. ఆయన రెండు భుజాలకు రొటేటర్ కఫ్ ఇంజ్యూరీస్ తీవ్రంగా ఉన్నాయి. ఇటీవల వైద్య పరీక్షలు నిర్వహించి నప్పుడు- వీలైనంత త్వరగా శస్త్ర చికిత్స అవసరమని వైద్య నిపుణులు స్పష్టం చేశారు. అప్పటికే పవన్ కళ్యాణ్ నిర్వహించాల్సిన అధికారిక కార్యక్రమాలు నిర్ణయం అయినందున వాటిని ముగించుకొన్న తరువాత శస్త్ర చికిత్స చేయించుకొంటాను మిగతా 2లో

## వియత్నాం బోటు ప్రమాదంలో తెలుగు రాష్ట్రాల వాసుల గల్లంతు



▶▶వియత్నాంలో భారతీయ పర్యాటకులతో వెళ్తున్న ఓ బోటు ప్రమాదానికి గురికావడంతో ఘోర విషాదం చోటుచేసుకుంది.

▶▶ఫు క్వాక్ ద్వీప సమూహంలోని ఆన్తోయ్ సమీపంలోని హోన్ మే రూట్‌ప్రాంతంలో పర్యాటకులతో వెళ్తున్న బోటు బోల్తాపడింది.

వియత్నాంలో భారతీయ పర్యాటకులతో వెళ్తున్న ఓ బోటు ప్రమాదానికి గురికావడంతో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఫు క్వాక్ ద్వీప సమూహంలోని ఆన్తోయ్ సమీపంలోని మిగతా 2లో

## రష్యా చమురు కొంటే 500 శాతం సుంకం

ట్రంప్ ప్రభుత్వంతో నలుగురు అమెరికా సెనెటర్లు ఇప్పటికే ఒప్పందానికి వచ్చినట్లు ప్రకటించారు. రష్యా యుద్ధానికి ఆర్థికంగా అండగా నిలుస్తున్న దేశాలపై కఠిన చర్యలు తీసుకోవడమే ఈ బిల్లు ఉద్దేశమని తెలిపారు. రష్యా నుంచి చమురు, సహజ వాయువు, యురేనియం, పెట్రోలియం ఉత్పత్తులు కొనుగోలు చేసే దేశాలే లక్ష్యంగా చేసుకున్నారు. ఆయా దేశాల నుంచి అమెరికాకు వెళ్లే వస్తువులపై 500 శాతం వరకు సుంకం విధించే ప్రతిపాదనను బిల్లులో పొందుపర్చారు. ఈ బిల్లు అమల్లోకి వస్తే భారత్‌పై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది. ఎందుకంటే రష్యా నుంచి అత్యధికంగా చమురు దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో భారత్ ఒకటి. గతంలోనూ అమెరికా సెనెటర్ లిండ్సే గ్రాహమ్ భారత్, చైనాలను ఉద్దేశించి హెచ్చరికలు చేశారు. రష్యా చమురు కొనుగోళ్లు కొనసాగిస్తే పరిణామాలకు మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. అయితే అమెరికా జాతీయ భద్రతకు అవసరమైతే ఏదైనా దేశానికి 180 రోజుల మినహాయింపు ఇచ్చే అవకాశం బిల్లులో ఉంచారు. ఈ బిల్లుకు అమెరికా సెనెట్‌లో ఇప్పటికే 84 మంది సభ్యులు మద్దతు ప్రకటించారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు రష్యాపై మరింత ఒత్తిడి తీసుకురావడమే దీని లక్ష్యమని సెనెటర్లు చెబుతున్నారు. మరోవైపు అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలతో ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో ఈ బిల్లు ఆమోదం పొందితే భారత్ వంటి దేశాల ఇంధన దిగుమతులు, వాణిజ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే చూస్తూ ఊరుకోం

ప్రకటించిన కొన్ని రోజులకే టెహ్రాన్ తీవ్రంగా స్పందించింది. ఒప్పందంలోని నిబంధనలను అమెరికా ఉల్లంఘిస్తే, తాము కూడా 'తగిన ప్రతిచర్య' తీసుకుంటామని గట్టిగా హెచ్చరించింది. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఒక ప్రకటన విడుదల చేశారని అక్కడి ప్రభుత్వ టీవీ వెల్లడించింది. చర్చల కోసం తాము అమెరికాను అభ్యర్థించామన్న ట్రంప్ వాదనలను కూడా ఇరాన్ తోసిపుచ్చింది. కేవలం మధ్యవర్తిగా ఉన్న ఖతార్ ప్రతినిధుల పర్యటనను మాత్రమే అంగీకరించామని స్పష్టం చేసింది. మరోవైపు ఇరాన్ నేత మహమ్మద్ బఘేర్ ఘలీబాఫ్ మరింత తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. అమెరికాతో యుద్ధం ఇరాన్ లొంగిపోవడంతో ఎప్పటికీ ముగియదని ఆయన స్పష్టం చేశారు. "ఒకవేళ అమెరికా ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే, మమ్మల్ని మేము రక్షించుకోవడానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నాం. వారికి వ్యతిరేకంగా దృఢంగా నిలబడి, ఇరాన్ ప్రజల హక్కులను కాపాడుకుంటాం" అని ఆయన పేర్కొన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో చర్చల సమయంలో తమకు వారిపై ఏమాత్రం నమ్మకం లేదని స్పష్టంగా చెప్పినట్లు ఘలీబాఫ్ తెలిపారు. "యుద్ధానికి సిద్ధంగా ఉన్నవారే అమెరికాతో చర్చలు జరపగలరు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇస్లామిక్ రిపబ్లిక్ వ్యవస్థాపకుడు ఆయతుల్లా రుహోల్లా ఖొమైనీ మనవడు అలీ ఖొమైనీ కూడా ఇదే తరహాలో స్పందించారు. అమెరికాతో చర్చలు అంటే శాంతి కోసం కాదని, అది కూడా యుద్ధంలో ఒక భాగమేనని అన్నారు. "నేరపూరిత అమెరికాతో మనం శాంతిని ఎలా కోరుకోగలం? అమెరికాతో శాంతి చర్చలు జరపాలనుకునేవాడు దేశద్రోహి. అమెరికాకు స్నేహ సందేశం పంపే వారి నోరు అపవిత్రమైనది" అని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత నెలలో ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరినప్పటికీ, మధ్యప్రాచ్యంలో పరస్పర దాడులు జరగడంతో కాల్పుల విరమణ ఒప్పందం బలహీనపడింది.

## పునర్వినియోగ బూస్టర్ అభివృద్ధిలో చైనా విజయం

చైనా హైనాన్ ప్రావిన్స్ నుంచి శుక్రవారం ఆకాశానికి ఎగిరిన లాంగ్ మార్చ్--10బి నిర్దేశిత కక్ష్యలో పేలోడ్‌ను చేర్చినట్లు చైనా వార్తా పత్రిక జిన్‌హువా తెలిపింది. అయితే ఇదే ప్రయోగంలో రాకెట్ మొదటి దశ బూస్టర్‌ను నియంత్రిత పద్ధతిలో పొందడంలోనూ విజయం సాధించింది. రాకెట్ నుంచి మొదటి, రెండవ దశలు విడిపోయిన తరువాత మొదటి దశ బూస్టర్ సముద్రంపై ఏర్పాటు చేసిన ఒక ప్లాట్‌ఫామ్‌పై ఏర్పాటు చేసిన ప్రత్యేక వ్యవస్థలో సురక్షితంగా వాలింది. మళ్లీ మళ్లీ వాడగల రాకెట్ బూస్టర్ల అభివృద్ధిలో ఇదో కీలక ఘట్టం. చైనా గత డిసెంబర్‌లోనూ రెండు పునర్వినియోగ రాకెట్ బూస్టర్లను ప్రయోగించినప్పటికీ అవి స్పేస్ ఎక్స్ రాకెట్ల మాదిరిగా నిట్టనిలువుగా నేలను చేరడంలో విఫలమైనట్లు హాంకాంగ్‌లోని సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ తెలిపింది. ఈసారి మాత్రం ప్రయోగం, బూస్టర్ రికవరీ రెండూ విజయవంతంగా పూర్తయ్యాయి. లాంగ్ మార్చ్--10బి రాకెట్ సుమారు 63 మీటర్లు ఎత్తు, ఐదు మీటర్ల వ్యాసం కలిగి ఉంటుంది. మోసుకెళ్లగల పేలోడ్ సామర్థ్యం16 టన్నులు. మొదటి దశ బూస్టర్ సముద్ర ప్లాట్‌ఫామ్‌పై దిగుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## ప్రభుత్వ ఆస్పత్రులకు లంచాల రోగం

పేదలను లంచాల కోసం పీక్కుతింటున్నా పట్టించుకోని వైద్యారోగ్య శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రభుత్వమే ఆయన్ను తప్పించాలన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యారోగ్య రంగం పూర్తిగా పడకేసిందని, రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారని మల్లాది విష్ణు ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అడుగడుగునా లంచాల దందా సాగుతోందని, ఉచిత వైద్యం అందకపోగా వీల్ చైర్లు, స్ట్రెచర్లు, డయాలసిస్ సేవలు, ఆఖరుకి మార్చురీ నుంచి శవం బయటకు రావాలన్నా లంచాలు ఇచ్చుకోవాల్సిన దౌర్భాగ్య స్థితి నెలకొందని మండిపడ్డారు. ఆసుపత్రుల పర్యవేక్షణ పూర్తిగా లోపించిందని, రోగుల అవయవాలు కుక్క నోటితో పట్టుకుని కి చిక్కిన ఆసుపత్రి ఆవరణలో తిరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేడని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం, విశాఖపట్నం, నెల్లూరు, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రుల్లో కరెంట్ లేక రోగుల ప్రాణాలు కోల్పోయిన ఘోరమైన సంఘటనలు చోటుచేసుకున్నాయని ధ్వజమెత్తారు. పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందించే ఆరోగ్యశ్రీని పూర్తిగా నిర్వీర్యం చేశారని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స కోసం కూటమి ఎమ్మెల్యేల నుంచి ఎల్వోసీలు తేవాలంటున్నారని, ఆ ఎల్వోసీల్లో వాటాలు ఇస్తేనే ఎమ్మెల్యేలు సంతకాలు పెడుతున్నారని సంచలన ఆరోపణ చేశారు. సరైన సమయంలో 108 వాహనాలు రాకపోవడంతో బాధితులు ప్రాణాలు కోల్పోతున్నారని అసహనం వ్యక్తం చేశారు.

## మత ఘర్షణలకు వైసీపీ కుట్ర చేస్తోంది

సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ ఆరోపించారు. విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కుట్రల వెనుక "తాడేపల్లి ప్యాలెస్" స్క్రిప్ట్ ఉందని వ్యాఖ్యానించారు. జోసెఫ్ రావణ్, జడా శ్రావణ్ కుమార్, నటుడు ప్రకాష్ రాజ్‌లు వైసీపీ ఏజెంట్లుగా పనిచేస్తున్నారని మంత్రి ఆరోపించారు. రాష్ట్రంలో అశాంతి సృష్టించే ప్రయత్నాల వెనుక ఉన్న అసలు సూత్రధారులను గుర్తించి, అంతర్జాతీయ నిధుల కోణంలోనూ పోలీసులు సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన కోరారు. ఇటీవల ఏలూరులో జరిగిన దళిత క్రైస్తవ శంఖారావం సభలో దళితులు, క్రైస్తవుల సంక్షేమ అంశాల కంటే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలకే ప్రాధాన్యం ఇచ్చారని మంత్రి విమర్శించారు.

## హెలికాప్టర్ ఆపితే.. రైల్లో వస్తారు

ఏ రకంగానూ అడ్డుకోలేదని ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని స్పష్టం చేశారు. ఒకవేళ హెలిప్యాడ్‌కు పర్మిషన్ ఇవ్వకపోతే.. జగన్ రైలు ఎక్కైనా సరే భీమవరం వచ్చి రైతులను కలుస్తారని తేల్చిచెప్పారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గంలోని బువ్వనపల్లిలో ఈరోజు జరిగిన ఆక్వా రైతుల ఆత్మీయ సమావేశంలో పేర్ని నాని పాల్గొని మాట్లాడారు.న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఆక్వా రైతాంగం తీవ్రమైన కష్టాల్లో ఉన్నప్పటికీ చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పేర్ని నాని మండిపడ్డారు. ఆక్వా మేత ధరలు ఆకాశాన్నంటుతున్నా వాటిని అదుపు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని విమర్శించారు. మేత కంపెనీల యాజమాన్యాలు, పాలకులు చేతులు కలపడం వల్లే పెట్టుబడి వ్యయం పెరిగిపోయి రైతులు భారీ నష్టాల్లో కూరుకుపోతున్నారని ఆరోపించారు. ఆక్వా రైతుల కష్టాలను స్వయంగా తెలుసుకునేందుకు జులై 15వ తేదీన జగన్ భీమవరం రావడం ఖాయమైందని పేర్ని నాని వెల్లడించారు. ఈ పర్యటనను ఫ్లాప్ చేయడానికి లేదా అడ్డుకోవడానికి ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు విధించినా, కుతంత్రాలు చేసినా జగన్ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నారు. "కూటమి ప్రభుత్వం హెలిప్యాడ్‌కు అనుమతులు నిరాకరిస్తే నిరాకరించుకోవచ్చు. జగన్ అవసరమైతే సామాన్యుడిలా రైల్లో ప్రయాణించి అయినా సరే ఇక్కడికి చేరుకుంటారు. రైతులను కలిసి వారి సమస్యలపై ప్రభుత్వం దిగివచ్చేలా పోరాడుతారు" అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆక్వా రంగాన్ని ఆదుకోవాలని, లేదంటే ప్రజలే తగిన సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

### వియత్నాం బోటు ప్రమాదంలో తెలుగు రాష్ట్రాల వాసుల గల్లంతు

హోన్ మే రూట్‌ప్రాంతంలో పర్యాటకులతో వెళ్తున్న బోటు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 18 మంది భారతీయ పర్యాటకులు మృతిచెందినట్లు సమాచారం. పలువురు గల్లంతవగా.. వారికోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం జరిగిన సమయంలో బోటులో మొత్తం 32 మంది భారతీయులు ప్రయాణిస్తున్నట్లు వియత్నాం అధికారులు వెల్లడించారు. ప్రమాదం అనంతరం వియత్నాం కోస్ట్ గార్డ్, స్థానిక రెస్క్యూ బృందాలు వేగంగా సహాయక చర్యలు చేపట్టి 21 మందిని సురక్షితంగా రక్షించాయి. అయితే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని తెలుస్తోంది. ఈ ప్రమాదంలో కృష్ణా జిల్లా మచిలీపట్నానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కిషోర్ కుటుంబం కూడా చిక్కుకుంది. ఈ ఘటనలో ఆయన భార్య మృతిచెందినట్లు సమాచారం. కిషోర్ అపస్మారక స్థితిలో ఉండటంతో వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ ఘటనపై భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తోంది. బాధిత కుటుంబాలకు అవసరమైన సాయమందించేందుకు అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లను కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. అత్యవసర సహాయం కోసం 084 36 281 7930, 084 91552 37 14 , 084 33 452 0414, 084 91 308 9165 ఈ నంబర్లను సంప్రదించాలని భారత ఎంబసీ సూచించింది. ఈ పర్యటనను ప్రముఖ సెల్‌ఫోన్ కంపెనీ తన వ్యాపార భాగస్వాముల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక విహారయాత్రలో భాగంగా నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో భారతీయుల పెద్ద బృందం వియత్నాంకు వెళ్లినట్లు సమాచారం. 3 బోట్లలో విహారయాత్రకు 250 మంది డిస్ట్రిబ్యూటర్లు వెళ్లినట్లు తెలుస్తోంది. వీరిలో 40 మంది తెలంగాణ, 35 మంది ఏపీకి చెందిన మొబైల్ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారు.

# ఆ హంతకుడికి జగన్‌కి దగ్గరి పోలికలు ఉన్నాయి

స్టీల్ ప్లాంట్ ఏర్పాటు పేరుతో అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డారని దుయ్యబట్టారు. బ్రహ్మణీ స్టీల్స్‌కు కేటాయించిన భూములను ప్రభుత్వం ఇప్పటికే వెనక్కి తీసుకుందని, అయితే ఓబులాపురం మైనింగ్ అంశం ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. జగన్, ఆయన కుటుంబం వల్ల ఎందరో ఐఏఎస్ అధికారులు బలయ్యారని, ఎంతోమంది వ్యాపారవేత్తలు సర్వనాశనమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కూడా పెట్టుబడులు పెట్టేవారిని బెదిరించి, పరిశ్రమలను తరిమేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే భయంతోనే ఇలాంటి కుట్రలు చేస్తున్నారని అన్నారు. వైసీపీ నైజాన్ని చంద్రబాబు 'హిట్, రన్ అండ్ ఎస్కేప్'గా అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏదో ఒక విధ్వంసం సృష్టించి, పక్క రాష్ట్రంలోని బెంగళూరులో తలదాచుకోవడం వారికి అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వాన్ని, నేతలను లక్ష్యంగా చేసుకుని సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. సోషల్ మీడియాను వ్యక్తిత్వ హననాలకు, మహిళలను బ్లాక్ మెయిల్ చేయడానికి వాడుకుంటున్నారని, ఇది సమాజానికి అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి ఫేక్ పోస్టులను కట్టడి చేసేందుకు ఒక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుపై కసరత్తు చేస్తున్నామని తెలిపారు. సొంత ప్రయోజనాల కోసం రైతుల భూములను 22ఏ జాబితాలో పెట్టి వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని, తమ ప్రభుత్వం ఆ సమస్యను పరిష్కరిస్తోందని హామీ ఇచ్చారు.

**ఆ హంతకుడికి, జగన్‌కు దగ్గరి పోలికలు**

ఈ సందర్భంగా తెలంగాణలో జరిగిన ఓ దారుణ ఘటనను ప్రస్తావిస్తూ చంద్రబాబు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "తెలంగాణలో ఓ వ్యక్తి తనపై పోక్సో కేసు పెట్టిందన్న కక్షతో బాధితురాలితో పాటు ఆమె కుటుంబాన్ని, తనకు సహకరించలేదని సొంత కుటుంబాన్ని కూడా కిరాతకంగా హత్య చేశాడు. అటువంటి సైకో మనస్తత్వానికీ, సొంత బాబాయిని చంపడం, కన్నతల్లి, చెల్లి విషయంలో జగన్ ప్రవర్తించిన తీరుకూ చాలా దగ్గరి పోలికలు ఉన్నాయి" అని అన్నారు. వైసీపీ నేర ప్రవృత్తిని, దుర్మార్గాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యపరచాల్సిన బాధ్యత మీడియాపై ఉందని సూచించారు.

భోగాపురం విమానాశ్రయం, పోలవరం, వెలిగొండ ప్రాజెక్టులు పూర్తికావస్తుండటంతో గొడ్డలి పార్టీలో టెన్షన్ మొదలైందని చంద్రబాబు పేర్కొన్నారు. దసోషల్ మీడియాను కొందరు నేర మనస్తత్వం కలిగిన వ్యక్తులు దుర్వినియోగం చేస్తూ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. అమరావతిలో మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా ఆయన వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు. జగన్‌ది 'హిట్ అండ్ రన్' మనస్తత్వమని చంద్రబాబు ఆరోపించారు. రాష్ట్రంలో సంఘటనలు జరిగేలా చేసి, తర్వాత బెంగళూరుకు వెళ్లి దాక్కుంటున్నారని విమర్శించారు. టీడీపీ నేతలను ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టి, ఏదో ఒక అరాచకం జరిగేలా చేయాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. తాము మాత్రం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎట్టి పరిస్థితుల్లోనూ రెచ్చిపోవద్దని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని సీఎం తెలిపారు. ఇలాంటి చర్యలు సైకో మనస్తత్వానికి నిదర్శనమని చంద్రబాబు అన్నారు. తెలంగాణలో పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తి బెయిల్‌పై బయటకు వచ్చి ఆరుగురిని హత్య చేసిన ఘటనను ప్రస్తావిస్తూ, నేర మనస్తత్వం ఎంత ప్రమాదకరమో వివరించారు. జగన్ కూడా అలాంటి నేర మనస్తత్వంతో వ్యవహరిస్తున్నారని సీఎం ఆరోపించారు. తనకు సహకరించని వారిపై దాడి చేయడం, వారిని లక్ష్యంగా చేసుకోవడం ఆయన తీరుగా మారిందని విమర్శించారు. జగన్ నమ్ముకునేది రెండే రెండు అంశాలని, ఒకటి గొడ్డలి, రెండోది సోషల్ మీడియాలో నెగెటివ్ ట్రోలింగ్ అని వ్యాఖ్యానించారు. ఈ తరహా ప్రచారాన్ని ప్రభుత్వం సమర్థవంతంగా ఎదుర్కొంటోందని చంద్రబాబు చెప్పారు. ప్రజలకు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఆధ్యాత్మికత కూడా అవసరమని, అప్పుడే నిజం ఏది, అబద్ధం ఏది అనే విషయాన్ని సులభంగా గుర్తించే సామర్థ్యం పెరుగుతుందని సీఎం చంద్రబాబు అన్నారు.

**కలచివేసింది**

సాంకేతిక రంగంలో వేగంగా మార్పులు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. భవిష్యత్‌లో టెక్నాలజీలో మరిన్ని మార్పులు వస్తాయని, వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సీఎం పేర్కొన్నారు. అందుకే టీడీపీ నేతలకు వైసీపీ ప్రేరేపణలకు లోనవ్వొద్దని, ఎలాంటి ట్రాప్‌లోనూ పడకూడదని స్పష్టంగా సూచించినట్లు చెప్పారు. టెక్కలి మాజీ ఎమ్మెల్యే వరదా సరోజమ్మ ఆస్తులను కుమారుడు స్వాధీనం చేసుకుని కుటుంబ సభ్యులను బయటకు పంపించాడని, వారు పార్టీ కార్యాలయానికి వచ్చి తమ బాధను చెప్పుకోవడం తనను కలచివేసిందని చంద్రబాబు అన్నారు. జగన్ కూడా తల్లి, చెల్లికి ఆస్తులు ఇవ్వకుండా బయటకు పంపేశారని వ్యాఖ్యానించారు. వైసీపీ నాయకత్వం వల్ల పలువురు ఐఏఎస్ అధికారులు, పారిశ్రామికవేత్తలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని వ్యాఖ్యానించారు. జగన్ నేర మనస్తత్వానికి ఉదాహరణ మావిగన్ అని సీఎం చంద్రబాబు అన్నారు. కేవలం పారిశ్రామికవేత్తలు, పెట్టుబడులు రాకుండా చేసేందుకు మావిగన్ తీసుకువచ్చారని పేర్కొన్నారు. అయినప్పటికీ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లామని, పోలవరం, వెలుగొండ ప్రాజెక్టులను కూడా పూర్తి చేసే దిశగా ప్రభుత్వం వేగంగా పనిచేస్తోందని తెలిపారు. అమరావతి రాజధాని నిర్మాణాన్ని కూడా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. బ్రాహ్మణి స్టీల్స్ వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ.. ఆ పేరుతో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని ఆరోపించారు. దీనికి అనుబంధంగా ఉన్న ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (రావీజ) వ్యవహారాన్ని కూడా పూర్తిగా తేల్చాల్సి ఉందన్నారు. ఈ వనరులను సక్రమంగా వినియోగించి ఉంటే రాష్ట్రానికి భారీ స్థాయిలో పరిశ్రమలు వచ్చేవని, వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించేవని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇది భద్రాచలం రాముడి సాక్షిగా చెబుతున్నమాట అని, కేసీఆర్ రాసిపెట్టుకోవాలంటూ కూడా సవాల్ విసిరారు. 2028లో ఎన్నికలు కాదు.. 2029 జూన్‌లో ఎన్నికలు జరుగుతాయన్నారు. పార్లమెంట్‌కు 26 అసెంబ్లీకి 182 సీట్లు పెరుగుతాయని కూడా రేవంత్ జోస్యం చెప్పారు. ఖమ్మం జిల్లాలోని జగన్నాథపురంలో రైతు ఆశీర్వా సభ నిర్వహించారు. ఈ సభలో రైతు భరోసా కింద నిధులు విడుదల చేశారు .

# రెండు భుజాలకీ రొటేటర్ కఫ్ ఇంజ్యూరీస్

అని పవన్ కళ్యాణ్ వైద్యులకు తెలియచేశారు. రెండు భుజాలకు ఒకేసారి శస్త్ర చికిత్స చేయడం వల్ల నొప్పి తీవ్రత భరించలేని స్థాయిలో ఉంటుందని వైద్యులు తెలిపారు. ఈ క్రమంలో కుడి భుజానికి సంబంధించిన రొటేటర్ కఫ్ ఇంజ్యూరీకి శనివారం ఆపరేషన్ చేశారు. ముందస్తుగా చేయాల్సిన వైద్య పరీక్షలను శుక్రవారం నిర్వహించారు. శనివారం రోజున నిర్వహించిన ఆపరేషన్‌కు మూడున్నర గంటల సమయం పట్టినట్లు వైద్యులు తెలిపారు. మరో భుజానికి రెండు నెలల వ్యవధిలో శస్త్ర చికిత్స చేయాల్సి ఉంటుంది. పవన్ కళ్యాణ్ కి 2016లో భుజానికి గాయాలు అయ్యాయి. ప్రథమ చికిత్స అనంతరం వైద్యులు తగిన విశ్రాంతి అవసరం అని సూచించినా సమావేశాలలో పాల్గొన్నారు. 2018లో చేపట్టిన పోరాట యాత్ర సందర్భంలో జనసేన పార్టీ శ్రేణులు తమ అభిమాన నాయకుడికి దగ్గరగా వెళ్లి చేతులు కలపాలి అనే ఉద్దేశంతో చేతులు పట్టి లాగేవారు. ఆ సందర్భంలో నొప్పి కలిగినా భరించేవారు. ఈ యాత్రల్లో అభిమానులు దూసుకువచ్చి మరీ పవన్ కళ్యాణ్ తో కరచాలనం చేయాలని ఉత్సాహంతో చేతులు గుంజేవారు. అప్పుడు నొప్పి విపరీతంగా వచ్చినా పంటి బిగువున భరించారు. ఆ తరవాత కూడా ఆ గాయాలను అశ్రద్ధ చేశారు. 2019 ఎన్నికల అనంతరం రాయలసీమ జిల్లాల్లో.. ముఖ్యంగా మదనపల్లెలో టమోటా రైతుల సమస్యలు తెలుసుకోవడానికి వెళ్ళిన సందర్భంలో పార్టీ శ్రేణులు, అభిమానులు పవన్ కల్యాణ్ కి చేరువగా వెళ్ళి కరచాలనం చేయడం, ఆప్యాయంగా హత్తుకొనే సందర్భాల్లో గాయాలు తిరగబెట్టాయి. అయినా పట్టించుకోలేదు. గత సార్వత్రిక ఎన్నికలు, అంతకు ముందు వారాహి యాత్ర సందర్భంలోను అభిమానులు కరచాలనం కోసం దూసుకు వచ్చేవారు. గాయాల వల్ల నొప్పి వస్తున్నా భరించారు. ఏప్రిల్ మాసంలో పవన్ కళ్యాణ్ ముక్కుకి శస్త్ర చికిత్స చేసే సందర్భంలో పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంలో భుజాలకు రొటేటర్ కఫ్ ఇంజ్యూరీస్, మజిల్ టేర్స్ తీవ్ర స్థాయిలో ఉన్నట్లు గుర్తించారు. ఇంత తీవ్ర గాయాలు ఉన్నప్పటికీ ఏ విధంగా భరిస్తున్నారు అని వైద్యులు ఆశ్చర్యపడ్డారు. వీటికి వీలైనంత త్వరగా ఆపరేషన్ చేయాలని అప్పుడే వైద్యులు సూచించారు. ఈ క్రమంలోనే కొద్ది వారాల కిందట ముంబయిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఇందులో భాగంగా శనివారం కుడి భుజానికి ఆపరేషన్ నిర్వహించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణ కొనసాగుతోంది. నీటిని విడుదల చేయవచ్చు. రోజుకు రెండు టీఎంసీల చొప్పున నీళ్లు లిఫ్ట్ చేయవచ్చు. గోదావరి బేసిన్‌లో 77 శాతం నీళ్లు లేవు. సీఎం రేవంత్ రెడ్డి బేషజాలకు పోతున్నారు. మేము కన్నెపల్లికి పోగానే సీఎం రేవంత్ రెడ్డికి కోపం వచ్చింది. గేట్లు దించితే మేడిగడ్డ కొట్టుకుపోతుందని.. భద్రాచలం రాముడికి ముప్పు వస్తుందని అంటున్నారు. ఎల్‌నినో అంటూ రేవంత్ రెడ్డి తప్పించుకుంటున్నారు. సీఎం రేవంత్ నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారు. సీఎం బండారం బయటపడింది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు. రోజుకు 9 టీఎంసీల నీళ్లు కొందకు వృథాగా పోతున్నాయి. ఈ నీళ్లతో తెలంగాణలోని అన్ని రిజర్వాయర్లు నింపవచ్చు. గేట్లు తెరిస్తే మేడిగడ్డ కొట్టుకుపోతుందని రేవంత్ అంటున్నారు. రేవంత్‌కు ప్రాజెక్ట్‌లపై అవగాహన తెచ్చుకోవాలి. గతంలో భారీ వరద వచ్చినా మేడిగడ్డ తట్టుకుని నిలబడింది. అన్నారం, సుందిళ్లకు కూడా ఎలాంటి నష్టం జరగలేదు. నీళ్లు లేక రాష్ట్రంలో రైతులు ఏడుస్తుంటే.. నీళ్లు పంపింగ్ చేయకుండా రేవంత్ పైశాచిక ఆనందం పొందుతున్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ కక్షతో ప్రజలపై రుద్దుతున్న కరువు. వరదను తట్టుకని మేడిగడ్డ.. మేటిగడ్డగా నిలబడింది. కాళేశ్వరంపై బురద చల్లేందుకు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. కాళేశ్వరంపై రేవంత్ అజ్ఞాన ప్రదర్శన చేశాడు. మాపై కక్ష ఉంటే కేసులు.. కానీ, రైతులను పగబట్టకు. మీ రాజకీయం కోసం లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టొద్దు. ఏ ముఖ్యమంత్రి అయినా రాష్ట్ర ప్రయోజనాల కోసం కొట్లాడాలి. కానీ, మన సీఎం మాత్రం సొంత రాష్ట్ర ప్రయోజనాలనే ఫణంగా పెడుతున్నారు. అన్నారం గురించి కూడా పట్టించుకోండి' అంటూ కామెంట్స్ చేశారుఇది కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. 2022 వరదల ఫోటోలు చూపి కన్నెపల్లి మునిగిందని అడ్డమైన మాటలు మాట్లాడుతున్నారు. ఒకవైపు నీళ్లు లేక రైతులు ఏడుస్తుంటే.. రేవంత్ రెడ్డి ఏమో మా మీద కోపంతో నీళ్లు ఉన్నా కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు.

## విజయవంతంగా ముగిసిన మంత్రి నారా లోకేశ్ దక్షిణ కొరియా పర్యటన

ఒక ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. "కొరియన్ల స్ఫూర్తితో 'పల్లి పల్లి' (త్వర త్వరగా) పద్ధతిలో చర్చలు, భాగస్వామ్యాలపై దృష్టి సారించాం. భవిష్యత్తుకు సంబంధించిన ఉమ్మడి దార్శనికతతో ఈ పర్యటన సాగింది" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. తన పర్యటన విజయవంతం కావడానికి సహకరించిన దక్షిణ కొరియా విదేశాంగ శాఖ, సియోల్‌లోని భారత రాయబార కార్యాలయం, ఏపీ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. "మళ్లీ కలుద్దాం సియోల్... అంతవరకు కమ్సహమ్నిదా!" అంటూ కొరియన్ భాషలో పోస్టును ముగించారు. కమ్సహమ్నిదా అనేది కొరియన్ భాషా పదం. ఎవరికైనా అత్యంత మర్యాదపూర్వకమైన రీతిలో కృతజ్ఞతలు తెలిపేటప్పుడు ఈ పదం (కమ్సహమ్నిదా) ఉపయోగిస్తారు. అన్నట్టు... టాలీవుడ్ మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కొత్త చిత్రం 'కొరియన్ కనకరాజు'లో కూడా 'కమ్సహమ్నిదా' పేరుతో ఓ సాంగ్ ఉంది. ఈ పాట రిలీజైనప్పుడు ఆడియన్స్ నుంచి విశేషమైన స్పందన వచ్చింది. ఆంధ్రప్రదేశ్-కొరియా భాగస్వామ్యంలో కొత్త అ?ధ్యాయం ప్రారంభమవుతోందని ఐటీ, విద్య, ఎలక్ష?ట్రానిక్స్ శాఖ మంత్రి లోకేశ్ అన్నారు. దక్షిణకొరియా పర్యటనలో ఉన్న ఆయన ఆరో రోజు శుక్రవారం సియోల్‌లో సీఐఐ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. పెట్టుబడిదారులతో శాశ్వత భాగస్వామ్యం నిర్మించడమే తమ లక్ష్యమని అన్నారు. ఏపీపై విశ్వాసంతోనే కియ మోటార్స్ పెట్టుబడులు పెట్టిందని పేర్కొన్నారు. కొరియా మ్యానుఫ్యాక్చరింగ్, లాజిస్టిక్స్, గేట్‌వేగా ఏపీని తీర్చిదిద్దుతామని వెల్లడించారు. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో కొరియా కంపెనీలు భాగస్వామ్యం కావాలని కోరారు. కొరియాతో ఏపీది విజయవంతమైన భాగస్వామ్యమని అన్నారు. కొరియాలో తన మిత్రుడొకరు 'పల్లి పల్లి మంత్రి' అంటూ చేసిన వ్యాఖ్యను పెద్ద ప్రశంసగా భావిస్తున్నానని పేర్కొన్నారు. 'పల్లి పల్లి' అంటే .. త్వరత్వరగా, వేగంగా అని అర్థమని వివరించారు. కొరియా భాగస్వామ్యంతో పూర్తిస్థాయి ఇండస్ట్రియల్ ఎకోసిస్టమ్ నిర్మించడమే తమ లక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్యం కలిగిన మానవ వనరులు ఉన్నాయని చెప్పారు. ఏటా 21 బిలియన్ డాలర్ల వస్తు రవాణా చేయడం ఏపీ సామర్థ్యమని చెప్పారు. స్పీడ్, స్టెబిలిటీ, సర్వీసు వేగవంతంగా ఆమోదించడమే ఏపీ విధానమని లోకేశ్ చెప్పారు. ఏపీ-కొరియా భాగస్వామ్యంలో మొదటి అధ్యాయం ఆటోమొబైల్, రెండో అధ్యాయం ఎలక్ష?ట్రానిక్స్, మూడో అధ్యాయం అందరూ కలసి ఏపీ నిర్మాణంలో కీలకమైన ఏఐ, గ్రీన్ ఎనర్జీ, అధునాతన తయారీ రంగాల్లో కలసి అడుగులు వేస్తూ ముందుకు సాగాలన్నారు. హెడ్ డీ కోస్ గ్లోబల్ బిజినెస్ డైరెక్టర్ క్వోన్ యంగ్లూన్‌తో లోకేశ్ సమావేశమయ్యారు. రాష్ట్రంలో సముద్ర రవాణా, షిప్ బిల్డింగ్ కేంద్రాలను స్థాపించాలని కోరారు. రాష్ట్రానికి గూగుల్ డేటాసెంటర్, ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, ఫైటర్ జెట్ ఎయిర్‌క్రాఫ్ట్ తయారీ యూనిట్ వస్తున్నాయన్నారు.

## చంద్రబాబు కేబినెట్ మీటింగులు ప్రజా సంక్షేమం కోసం కాదు

సమన్వయకర్త, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విశాఖలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ విశాఖపట్నాన్ని దేశంలోనే ప్రముఖ నగరంగా తీర్చిదిద్ది భవిష్యత్తుగా మారిస్తే... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఈ నగరంపై కళ్ళు పడ్డాయని మండిపడ్డారు. గడిచిన రెండేళ్లలో విశాఖలో రూ. 25 వేల కోట్ల నుండి రూ. 30 వేల కోట్ల మేర మహా భూ కుంభకోణం జరిగిందని, ఇది దేశంలోనే వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ ల్యాండ్ స్కామ్ అని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను, ఈ భూ దోపిడీని ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు పెడుతూ, సోషల్ మీడియా నియంత్రణ పేరుతో టాస్క్ ఫోర్స్ అంటూ కొత్త డ్రామాలకు తెరలేపారని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే...ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రతినెలా మంత్రిమండలి సమావేశాలు జరగడం సహజం. ఆ సమావేశం జరిగిన ప్రతిసారి పేదలకు మేలు చేసే ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారు?, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు దిశగా ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? అని ప్రజలు ఆశగా ఎదురుచూస్తుంటారు. కానీ చంద్రబాబు సీఎం అయిన తర్వాత ప్రతి కేబినెట్ సమావేశంలోనూ 30-40 అజెండా అంశాలుంటే... అందులో దాదాపు 30కు పైగా అంశాలు వారికి కావాల్సిన వ్యక్తులకు భూకేటాయింపుల కోసమే ఉంటున్నాయి. నిన్న జరిగిన కేబినెట్ సమావేశంలో 35 అంశాలు ఉంటే అందులో 25కు పైగా అంశాలు భూకేటాయింపుల కోసమే ఆమోదించారు. తొలిసారిగా ఒక కేబినెట్ మీటింగ్‌లో 5 గురు మంత్రులు హాజరు కాకపోవడం చూస్తున్నాం. దీన్ని బట్టే కేబినెట్ సమావేశాల మీద వీరికి ఏ రకమైన ఉద్దేశం ఉందో, రాష్ట్రం మీద ఎంత బాధ్యత ఉందో అర్థం అవుతుంది. ఒక పక్క అమరావతిలో రియల్ ఎస్టేట్ స్కామ్, ఇక్కడ విశాఖపట్నంలో భూముల దోపిడి జరుగుతోంది. అమరావతి అనేది భారతదేశ చరిత్రలో ఒక బిగ్గెస్ట్ రియల్ ఎస్టేట్ స్కామ్ అయితే, విశాఖపట్నంలో గడిచిన రెండున్నర సంవత్సరాలుగా చంద్రబాబు నాయుడు గారు చేసిన భూముల కేటాయింపు అంతకంటే బిగ్గెస్ట్ ల్యాండ్ స్కామ్. గీతం భూముల దగ్గర నుంచి ఉర్సా లాంటి ఊరు పేరు లేనటువంటి కంపెనీలకు, సత్వా లాంటి రియల్ ఎస్టేట్ కంపెనీలకు, కపిల్ లాంటి గ్రూపులకు తనకు కావాల్సిన బినామీలకి కేవలం 99 పైసలకే భూములు కేటాయించారు. ఈ రకంగా గడిచిన రెండేళ్లలో భూ కేటాయింపుల ద్వారా దాదాపు పాతిక వేల నుంచి 30 వేల కోట్ల రూపాయలు చేతులు మారాయి. నిన్న కేబినెట్‌లో 22-ఖా లో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఆపాటిఆ) కి బదలాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మధురవాడలో ఉన్న ఈ 9.39 ఎకరాల భూమి మార్కెట్ విలువ రూ. 1500 కోట్ల నుండి రూ. 2000 కోట్లు ఉంటుంది.

# ఏఐ వచ్చినా.. యుద్ధంలో గెలిచేది సైనికులే

కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. **INS** మహేంద్రగిరి యుద్ధనౌకను శనివారం ఆయన జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇండియా నేవీలో మహేంద్ర గిరి ఒక బలమైన శక్తిగా చేరిందని తెలిపారు. భవిష్యత్ యుద్ధాలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా రూపుదిద్దుకునే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. కానీ విజయం మాత్రం జాతీయ సంకల్పం, శిక్షణ పొందిన సిబ్బంది, బలమైన సైనిక సామర్థ్యాలపైనే ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి నూతన సాంకేతికతలు యుద్ధ స్వరూపాన్ని మారుస్తున్నప్పటికీ, అంతిమంగా విజయాన్ని నిర్ణయించేది సంప్రదాయ సైనిక సామర్థ్యాలు, భవిష్యత్ యుద్ధాలు ఏఐతో జరగవచ్చేమో గానీ, వాటిని గెలిచేది మాత్రం మన సైనికులు, విశ్వసనీయ సైనిక బలంతోనేనని ఆయన పేర్కొన్నారు. "ఒక యుద్ధనౌక నిర్మాణం అంటే ఒక పరిశ్రమల వ్యవస్థను నిర్మించడమే. ఉక్కు, ఎలక్ట్రానిక్స్, సెన్సార్లు, ప్రొపల్షన్ సిస్టమ్స్, సాఫ్ట్‌వేర్, లాజిస్టిక్స్ వంటి ఎన్నో రంగాలను ఇది ముందుకు నడిపిస్తుంది. దీనివల్ల లక్షలాది మందికి ఉపాధి లభిస్తుంది, కొత్త టెక్నాలజీలు అభివృద్ధి చెందుతాయి, దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు వస్తుంది" అని తెలిపారు. మారిటైమ్ డెవలప్‌మెంట్ ఫండ్, షిప్‌బిల్డింగ్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ స్కీమ్ వంటి పథకాల ద్వారా ఈ రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

ఆయన ఇంకా ఏమన్నారంటే..

ఫిఫ్త్ ఎయిర్ క్రాఫ్ట్ కారియర్ టెక్నాలజీతో అండర్ వాటర్ టార్పోడో అభివృద్ధి చేస్తున్నాం

ఆర్టిఫిషియల్ ఇంటెల్ జెంట్స్, న్యూ టెక్నాలజీ , అడ్వాన్స్ షిప్ తీసుకొస్తున్నాం

డ్రోన్ టెక్నాలజీ తో, ఫుల్ సర్వ్ లెన్స్‌తో సరికొత్త ఆధునిక యుద్ధ శక్తితో ముందుకు వెళ్తున్నాం

కొత్త పరిజ్ఞానం యుద్ధానికి మాత్రమే కాదు ఒకో సారి మరో దేశానికి సహకారంగా కూడా నిలుస్తాం

యుద్ధం మా నినాదం కాదు .. శాంతి, సర్వ ప్రపంచ శాంతి మా విధానం

ఆపరేషన్ సింధూర్ యుద్ధం కాదు

మన స్థిరత్వాన్ని బద్దలు కొడితే జరిగే పరిణామం చూపించాం

ఇండోపసిఫిక్ సముద్ర స్నేహం కొనసాగుతోంది.

భారత్ వ్యతిరేక శక్తులకు తగిన సమాధానం ఎప్పటికప్పుడు చెప్తాం

మారిటైమ్ విజన్ 2030తో ముందుకు వెళ్తున్నాం

మారిటైమ్ డెవలప్మెంట్ ఫండ్ సిద్ధం చేశాం

షిప్ బిల్డింగ్ లో మరిన్ని ఎంఎస్ఎంఈలకు స్టార్టప్‌లకు మేలు చేస్తున్నాం

షిప్ బిల్డింగ్, ఇన్నోవేషన్‌లో గ్లోబల్ లీడర్ కావాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం

వరల్డ్ క్లాస్ మెరిటైం ఎకో సిస్టమ్ అభివృద్ధి చేస్తున్నాం

## ఎస్ఐఆర్ ప్రక్రియలో జాప్యానికి

# తావులేకుండా లక్ష్యాలు పూర్తి చేయాలి

### ఈఆర్ఓ, ఏఈఆర్ఓలకు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశాలు



కర్నూలు ప్రతినిధి, జూలై 11, (సీమకిరణం న్యూస్): ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి జాప్యానికి తావులేకుండా నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, అదనపు ఏఈఆర్ఓలను ఆదేశించారు. శనివారం ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న ఈఎఫ్ డిజిటైజేషన్, అన్‌కలెక్టబుల్ డేటా ఎంట్రీలు, ఏఎస్‌డీడీ - ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్, డూప్లికేట్) నమోదు పనుల పురోగతిపై కలెక్టర్ సంబంధిత అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియకు గడువు సమీపిస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈఎఫ్ డిజిటైజేషన్‌లో కనీసం 6 శాతం, అన్‌కలెక్టబుల్‌లో 3 శాతం కలిపి మొత్తం 9 శాతం పురోగతి రావాల్సి ఉండగా కేవలం 5.5 శాతం మాత్రమే నమోదవడం పట్ల అధికారులను ప్రశ్నించారు. మిగిలిన మూడు రోజుల వ్యవధిలో పనులను వేగవంతం చేసి 100 శాతం లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్, డూప్లికేట్ కేసులను త్వరితగతిన పరిష్కరించి సంబంధిత ఎంట్రీలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు నేరుగా పర్యవేక్షణ చేపట్టి బీఎల్ఓల ద్వారా పనులను వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలో 61 నుంచి 70 శాతం డిజిటైజేషన్ స్థాయిలో కర్నూలులో 154 పోలింగ్ కేంద్రాలు, పాణ్యంలో 69 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. అధికారులు కనీసం 80 శాతం పురోగతి తీసుకురావాల్సి ఉండగా 61 శాతం వద్దే ఉండిపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం డిజిటైజేషన్ ప్రక్రియలో కర్నూలు 71.23 శాతం, పాణ్యం 74.90 శాతం పురోగతిలో ఉన్నాయని తెలిపారు. బీఎల్ఓలను ఒకేచోట సమీకరించి ఏఎస్‌డీడీ జాబితాల పరిశీలన, ధృవీకరణ, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పురోగతి నివేదికలు పంపే విధంగా చర్యలు తీసుకోవాలని ఎన్నికల విభాగం సూపరింటెండెంట్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. జూలై 21న కేవలం డ్రాఫ్ట్ ఓటరు జాబితా మాత్రమే ప్రచురిస్తామని, అనంతరం క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ సమయంలో ఫారాల ద్వారా సవరణలు చేసుకునే అవకాశం ఉంటుందని బీఎల్ఓలు ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. అన్ని నియోజకవర్గాల్లో గడువులోపు ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలను ఆదేశించారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డీఆర్వో సి. వెంకట నారాయణమ్మ, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, ఆదోని ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ మధుసూదన్ రెడ్డి, పత్తికొండ ఆర్డీఓ ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో ఎస్ఐఆర్ ప్రత్యేక క్యాంప్

# పరిశీలించిన జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

### బీఎల్ఓలకు కీలక సూచనలు.. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశం





కల్లూరు, జూలై 11, (సీమకిరణం న్యూస్): కర్నూలు జిల్లా కల్లూరు గ్రామ పరిధిలో ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రత్యేక క్యాంప్ నిర్వహించారు. కల్లూరు పరిధిలోని పోలింగ్ స్టేషన్ నంబర్లు 100 నుంచి 120 వరకు ఉన్న అన్ని బూత్‌లకు సంబంధించి ఒకే కేంద్రంగా ఏర్పాటు చేసిన ఈ క్యాంప్‌లో సంబంధిత బీఎల్ఓలు పాల్గొని విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో క్యాంప్‌కు హాజరై ఎన్యుమరేషన్ ఫార్మ్‌లు నింపడంతో పాటు ఓటరు జాబితా సవరణలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించారు. బీఎల్ఓలు ప్రజలకు అవసరమైన మార్గదర్శకాలు అందించి, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను కొనసాగించారు. క్యాంప్‌ను కర్నూలు జాయింట్ కలెక్టర్, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్వో) నూరుల్ ఖమర్, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసీల్దార్ శ్రీ అందాల పరిశీలించారు. వారు ప్రతి బీఎల్ఓ వద్దకు వెళ్లి నిర్వహిస్తున్న పనులను పరిశీలించి, ప్రజలకు అందుతున్న సేవలు, ఎస్ఐఆర్ ప్రక్రియ అమలు తీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ బీఎల్ఓలు మరణించిన ఓటర్లు, డూప్లికేట్ ఓటర్లు, గుర్తించలేని ఓటర్లు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన ఓటర్ల వివరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే కొత్త ఓటర్ల నమోదు, వివరాల మార్పులు, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం వెంటనే స్వీకరించి పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి, అవసరమైన పత్రాలతో ఫార్మ్‌లను సక్రమంగా సమర్పించాలని అవగాహన కల్పించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులు సూచించారు.

# పంటల బీమా నమోదు చేసుకోండి



### రైతులకు మండల వ్యవసాయ అధికారి అక్బర్ బాషా సూచన

వెల్దుర్తి, జూలై 11, (సీమకిరణం న్యూస్): వర్షాభావ పరిస్థితులు అనుకూలించకపోయినా, ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు నష్టపోయినా పంటల బీమా రైతులకు అండగా నిలుస్తుందని మండల వ్యవసాయ అధికారి అక్బర్ బాషా తెలిపారు. రైతులు నిర్ణీత ప్రీమియం చెల్లించి పంటల బీమా పథకంలో నమోదు చేసుకోవడం ద్వారా అతివృష్టి, అనావృష్టి వంటి పరిస్థితుల్లో పంట నష్టానికి పరిహారం పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

**వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం కింద:**


వేరుశనగ, ప్రత్తి, టమాట పంటలకు రైతులు జూలై 15వ తేదీలోపు నమోదు చేసుకోవాలని సూచించారు.

**ప్రీమియం వివరాలు (ఎకరానికి):**

ప్రత్తి పంటకు రూ. 2,000
వేరుశనగ పంటకు రూ. 560
టమాట పంటకు రూ. 1,500

**ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద:**

కందులు, ఆముదం, కొర్ర, సజ్జలు, ఉల్లి పంటలకు రైతులు డిసెంబర్ 15వ తేదీలోపు నమోదు చేసుకోవాలని తెలిపారు. పంటల బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకునే రైతులు గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి పంట సాగు ధ్రువీకరణ పత్రం పొందాలని సూచించారు. అనంతరం మీ సేవ, కామన్ సర్వీస్ సెంటర్ (జూజ), పోస్టాఫీస్ లేదా సమీప బ్యాంకులను సంప్రదించి పంటల బీమా పథకంలో నమోదు చేసుకోవచ్చని అక్బర్ బాషా తెలిపారు.




# పుష్కరకాల మోదీ పాలనలో తిరోగమనం' పుస్తకావిష్కరణ




### మోదీ ప్రభుత్వ వైఫల్యాలను పుస్తకం సాక్ష్యాధారాలతో వివరిస్తోంది: సీపీఎం నాయకులు

డోన్ టౌన్, జూలై 11,(సీమ కిరణం న్యూస్): కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గత 12 ఏళ్ల పాలనలో అమలు చేసిన విధానాలు, వాటి ప్రభావంపై విశ్లేషణాత్మకంగా రూపొందించిన 'పుష్కరకాల మోదీ పాలనలో తిరోగమనం' పుస్తకాన్ని సీపీఎం ఆధ్వర్యంలో డోన్ పట్టణంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్, మండల కార్యదర్శి రామాంజనేయులు, పట్టణ కమిటీ సభ్యులు చిన్న రహిమాన్, శివరాం, షేమిమ్ బేగం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2020--2026 మధ్య ఆరేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రచార కార్యక్రమాల కోసం రూ.2,586 కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసిందని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం తన పాలనను అత్యుత్తమంగా చిత్రీకరించేందుకు భారీ స్థాయిలో ప్రచారం నిర్వహిస్తోందని, అయితే వాస్తవ పరిస్థితులను ఈ పుస్తకం గణాంకాలు, ఆధారాలతో ప్రజల ముందుంచుతుందని అన్నారు. 'సబ్ కా సాథ్--సబ్ కా వికాస్' అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఆచరణలో మాత్రం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తూ, సామాన్య ప్రజలపై పన్నుల భారం మోపిందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరగడం, పన్నుల రూపంలో ప్రజలపై అధిక భారం మోపడం, ప్రభుత్వ అప్పులు గణనీయంగా పెరగడం వంటి అంశాలను ఈ పుస్తకం వివరించిందన్నారు. అదేవిధంగా, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ నెరవేరలేదని, నిరుద్యోగం పెరిగిందని, ఉన్నత విద్యా, ఉద్యోగ నియామక పరీక్షల్లో ప్రశ్నాపత్రాల లీకేజీలు విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీశాయని పేర్కొన్నారు. మహిళలు, దళితులు, మత మైనారిటీలపై దాడులు పెరగడం, సామాజిక సామరస్యం దెబ్బతినడం వంటి అంశాలపై కూడా ఈ పుస్తకంలో సవివరంగా చర్చించారని తెలిపారు. 96 పేజీలతో రూపొందించిన ఈ పుస్తకం ధర కేవలం రూ.100 మాత్రమేనని, మోదీ ప్రభుత్వ 12 ఏళ్ల పాలనపై ప్రజల్లో వాస్తవ అవగాహన కల్పించేందుకు ఈ గ్రంథం ఉపయోగపడుతుందని సీపీఎం నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## బోగోలు రైతులకు రాయితీపై

# వేరుశనగ విత్తనాల పంపిణీ

### వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి ఆర్. అక్బర్ బాషా



వెల్దుర్తి, జూలై 11, (సీమకిరణం న్యూస్): వెల్దుర్తి మండలం బోగోలు గ్రామ రైతులకు సామూహిక ప్రదర్శన క్షేత్రాల కింద అంతర్జాతీయ ఆహార నూనెల మిషన్ - నూనె గింజలు **(NMEO-OS)** పథకం ద్వారా వేరుశనగ సాగు చేయనున్న రైతులకు నూతన వేరుశనగ రకం టీసీజీఎస్ 1694 విత్తనాలను రాయితీపై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఆర్. అక్బర్ బాషా మాట్లాడుతూ.. విత్తనాలు పొందిన ప్రతి రైతు తప్పనిసరిగా తన పంట పొలాల్లో వాటిని సాగు చేసుకోవాలని, రాబోయే సీజన్‌లో ఇదే విత్తనాన్ని మూల విత్తనంగా వినియోగించాలని సూచించారు. విత్తనాలతో పాటు చిరుపోషకాలు, విత్తన శుద్ధి కోసం ట్రైకోడెర్మా విరిడి మందులను కూడా రాయితీపై రైతులకు అందజేశారు. అనంతరం బోగోలు గ్రామంలో జరుగుతున్న పంట నమోదు కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి పరిశీలించారు. భూమిలో తగినంత తేమ శాతం ఉన్నప్పుడు మాత్రమే విత్తనాలు విత్తుకోవాలని రైతులకు సూచించారు. మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో రైతులకు అవసరమైన యూరియా, డీఏపీ ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి ఆర్. అక్బర్ బాషాతో పాటు రైతు సేవా కేంద్రం సిబ్బంది రామానంద్, భువనేశ్వరి, అమర్నాథ్ గౌడ్, మాజీ సర్పంచ్ తదితరులు, రైతులు పాల్గొన్నారు.

## ఎవరూ లేని వారికీ అన్నీ తామై

## అంత్యక్రియలు నిర్వహించిన ద్రోణాచలం సేవా సమితి







డోన్ టౌన్,జూలై11,(సీమ కిరణం న్యూస్): డోన్ కొత్తబుగ్గ సత్రం లో ఒక వృద్ధ యాచకుడు అనారోగ్యంతో మొన్న చనిపోవడం జరిగినది తన దగ్గర తనకు సంబంధించిన ఆధార్ కార్డు గాని ఐడి ప్రూఫ్ కానీ ఏవి లేనందున డోన్ రూరల్ పోలీస్ వారు తనకి అంతక్రియలు నిర్వహించండి అని ద్రోణాచలం సేవాసమితి ని కోరగా స్పందించిన సేవా సైనికులు మృతదేహనికి హిందూ సంప్రదాయ పద్ధతిలో డోన్ హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగినది .ఈ అంత్యక్రియలకు అయిన ఖర్చును ప్రొద్దుటూరు కు చెందిన కీర్తిశేషులు వై.నారాయణ రెడ్డి కుమారుడు చరణ్ తేజ్ రెడ్డి భరించారు, వైకుంఠ రథాన్ని రాజయ్య గౌడ్ ఉచితంగా సమకూర్చారు కార్యక్రమంలో ద్రోణాచలం సేవా సైనికులు షాది ఖానా రాజా, తాహేర్ బాషా మరియు డోన్ రూరల్ హెడ్ కానిస్టేబుల్ శివప్రసాద్ పాల్గొన్నారు .

## బదిలీ అయిన ఏఎస్సై, కానిస్టేబుల్‌కు ఘన సన్మానం






ప్యాపిలి, జులై 11 (సీమ కిరణం న్యూస్) : ప్యాపిలి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఇటీవల బదిలీ అయిన ఏఎస్సై వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ ఎం. వెంకటరాముడికి శనివారం ఘనంగా వీడ్కోలు పలికి సన్మానించారు. ఏఎస్సై వెంకటేశ్వర్లు కర్నూలు జిల్లాకు, కానిస్టేబుల్ ఎం. వెంకటరాముడు ఆత్మకూరు టౌన్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు అని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై నాగార్జున ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది వారిద్దరిని శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించిన కాలంలో ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించిన తీరును కొనియాడారు. కొత్త విధి నిర్వహణ స్థానాల్లోనూ అదే నిబద్ధతతో ప్రజాసేవ చేసి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని బదిలీ అయిన సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

## చిన్నారి మోహిత్ వైద్యానికి హెల్పింగ్ హాండ్స్ ఆర్థిక సహాయం

### మానవత్వంతో స్పందిస్తున్న మంచి మనసులు



వెల్దుర్తి / కృష్ణగిరి, జూలై 11, (సీమకిరణం న్యూస్): కృష్ణగిరి మండలం బాపలదొడ్డి గ్రామానికి చెందిన హరి శంకర్, యశోద దంపతుల మూడేళ్ల కుమారుడు మోహిత్ ఆచారి బోన్ మ్యారో సమస్యతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. చిన్నారిని కాపాడుకునేందుకు తల్లిదండ్రులు నానా ఇబ్బందులు పడుతున్నారు. నిరుపేద రైతు కుటుంబం కావడంతో వైద్య ఖర్చులు భరించడం భారంగా మారింది. చిన్నారి వైద్యానికి సుమారు రూ.25 లక్షల వరకు అవసరమని వైద్యులు సూచించారు. ఈ విషయం తెలుసుకున్న వెల్దుర్తికి చెందిన హెల్పింగ్ హాండ్స్ సొసైటీ అధ్యక్షులు హరి సింహనాయుడు స్పందించారు. తనకు తెలిసిన దాతలు, స్వచ్ఛంద సంస్థల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ఇప్పటికే హరి సింహనాయుడు, ఆయన సోదరుడు వెల్దుర్తి మండల వాల్మీకి సంక్షేమ సంఘం అధ్యక్షులు గోపీనాథ్ నాయుడు కొంత మొత్తాన్ని ఫోన్‌పే ద్వారా చిన్నారి కుటుంబానికి అందించారు. అనంతరం శనివారం చిన్నారి కుటుంబాన్ని పరామర్శించేందుకు బాపలదొడ్డి గ్రామానికి వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత హిందీ పండిట్ స్వయంప్రభ, గూడూరు గ్రంథాలయ అధికారిణి కవితబాయి అందించిన నగదుతో పాటు తన వంతు సహాయం కలిపి మొత్తం రూ.2 వేల నగదును చిన్నారి కుటుంబ సభ్యులకు అందజేశారు. చిన్నారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పిన హరి సింహనాయుడు, మానవతా హృదయాలు స్పందించి మోహిత్ వైద్యానికి సహాయం చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో చిన్నారి వైద్యానికి తమ సంస్థ తరపున మరింత సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

## వర్షాల కోసం ముస్లిం సోదరుల ప్రత్యేక నమాజ్

### మూడు రోజుల పాటు దువా ప్రార్థనలు



వెల్దుర్తి, జూలై 11 (సీమకిరణం న్యూస్): కర్నూలు జిల్లా వెల్దుర్తి పట్టణంలోని ముస్లిం సోదరులు వర్షాలు కురిసి ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ శనివారం చెరుకుల పాడు రోడ్డులోని పొలాల వద్ద ప్రత్యేక సలాతుల్ ఇస్తిస్కా (వర్ష ప్రార్థన) నమాజును నిర్వహించారు. అనంతరం అల్లాహ్‌ను ప్రార్థిస్తూ ప్రత్యేక దువా, జిక్ర్ చేశారు. ఇప్పటికే శుక్రవారం జామియా మసీదు ఆధ్వర్యంలో వర్షాల కోసం ప్రత్యేక నమాజులు, దువా నిర్వహించగా, శనివారం ఈద్‌గాహ్ మసీదు ఇమాముల ఆధ్వర్యంలో మరోసారి ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ ప్రత్యేక వర్ష ప్రార్థనలు వరుసగా మూడు రోజుల పాటు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా దేశంలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, రైతులు, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని అల్లాహ్‌ను వేడుకున్నారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, ఇమాములు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై కర్నూలు నాల్గవ పట్టణ పోలీసుల దాడులు

ఇద్దరు నిర్వాహకులు, ఒక విటుడు అరెస్ట్



కర్నూలు క్రైమ్, జూలై 11, (సీమకిరణం న్యూస్): కర్నూలు నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఉల్చాల రోడ్ సమీపంలోని ఆదిత్యనగర్‌లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించి కర్నూలుకు చెందిన నిర్వాహకులు వంశీకృష్ణ, రామకృష్ణలతో పాటు ఆదోనికి చెందిన విటుడు భరత్‌ను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి, నిందితులను న్యాయస్థానం ఎదుట హాజరుపరిచినట్లు కర్నూలు నాల్గవ పట్టణ సీఐ విక్రమ్ సింహా తెలిపారు. కేసుపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు.

# తిరుమలలో ప్రత్యేక దర్శనాలు రద్దు ఎప్పటి నుంచి ఎందుకో తెలుసా..!

తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి తన మార్క్ చూపిస్తున్నారు శ్యామలరావు. సీఎం ఆదేశాలతో తిరుమల కొండపై ప్రక్షాళన చేపట్టారు. ముప్పై రోజుల పాటు వరుస తనిఖీలు నిర్వహించారు. తిరుమల పవిత్ర దగ్గర నుంచి.. భక్తుల దర్శన సమస్యల వరకు. లడ్డూ క్వాలిటీ మొదలుకుని.. ఐటీ లోపాల వరకు. ఇలా అన్ని విభాగాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన.. కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. తాజాగా తిరుమల శ్రీవారి ప్రత్యేక దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. శ్రీవారి ఆర్జిత సేవలు, బ్రేక్ దర్శనాలు, వివిధ ప్రత్యేక దర్శనాలను అక్టోబరు 3 నుండి 12వ తేదీ వరకు టీటీడీ రద్దు చేసింది. శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. తిరుమల శ్రీవారి నవాహ్నిక బ్రహ్మోత్సవాలలో స్వామి వారి వాహన సేవలు వీక్షించేందుకు తిరుమలకు సామాన్య భక్తులు సాధారణం కంటే ఎక్కువ సంఖ్యలో హాజరు అవుతారని భావిస్తున్న టీటీడీ, ఈ నిర్ణయాన్ని ప్రకటించింది. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు సంతృప్తికరంగా దర్శనం కల్పించేందుకు బ్రహ్మోత్సవాలలో బ్రేక్ దర్శనాలు, వివిధ ప్రత్యేక దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. ఇందులో భాగంగానే బ్రహ్మోత్సవాలు కు అంకురార్పణ జరిగే అక్టోబరు 3 నుండి 12 చక్రస్నానం నిర్వహించేంత వరకు ప్రతి రోజు వయో వృద్దులు, దివ్యాంగులు, చిన్న పిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలను సైతం టీటీడీ రద్దు చేసింది. వీఐపీ బ్రేక్ దర్శనాలను ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే టీటీడీ పరిమితం చేసింది. భక్తులు ఈ విషయాన్ని గుర్తించి సహకరించాలని టీటీడీ కోరుతోంది. ఇదిలావుంటే, శ్రీవారి దర్శన టికెట్‌ల విషయంలో అక్రమాలు జరుగుతున్నాయని టీటీడీ గుర్తించింది. ఆన్‌లైన్ సేవా టికెట్లు, దర్శనం టికెట్లకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి చేయాలని యోచిస్తోంది. అలా చేయడం వల్ల అక్రమాలు అరికట్టవచ్చని భావిస్తున్నారు. అలాగే టీటీడీకి వెన్నుముకగా ఉన్న ఐటీ వ్యవస్థను వేగవంతం చేసేందుకు జియో, టిసిఎస్ ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతున్నారు. రానున్న రోజుల్లో తిరుమల మరింత కొత్తగా కనిపించడం ఖాయమంటున్నారు ఈవో శ్యామలరావు. తిరుమల పవిత్రతను కాపాడుతూనే.. అద్భుత కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు ఈవో.

# పవన్ మార్క్ గ్రామ పాలనకు పూర్వ వైభవం

జనసేన అధినేత పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎంగా తనదైన ముద్ర వేస్తున్నారు. పంచాయతీరాజ్ మంత్రిగా గ్రామ సీమలను సిరుల సీమలుగా మార్చేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాల్లో మొదటి అడుగు బలంగా పడుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు గ్రామ సభల్ని నిర్వహిస్తున్నారు. ఈ గ్రామసభల్లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ప్రభుత్వ యంత్రాంగం అంతా పాల్గొంటోంది. గ్రామాల్లో సమస్యల పరిష్కార లక్ష్యంగా ఈ సభలు జరగనున్నాయి. గత ఐదేళ్ల కాలంలో పంచాయతీల్ని..గ్రామ పాలనను.. గ్రామాల అస్థిత్వాన్ని వైసీపీ సర్కార్ ప్రశ్నార్థకం చేసింది. సచివాలయ వ్యవస్థను తీసుకు వచ్చి గ్రామ పాలనకు అర్థం లేకుండా చేసింది. పాలనలో గ్రామీణ వ్యవస్థల ప్రమేయం లేకుండా చేయడం.. పెద్ద ఎత్తున నిధుల్ని మళ్లించడంతో గ్రామాల్లో సమస్యలు పెరిగిపోయాయి. నీటి అవసరాలు తీర్చడానికి మోటార్లకు రిపేర్లు చేయించేందుకూ సర్పంచ్‌ల వద్ద డబ్బులు ఉండేవి కావు. మరో వైపు ఉపాధి హామీ పథకం నిధులతోనూ రాజకీయమే చేశారు. తమ పార్టీ కార్యకర్తలకు అవసరం అని.. లేపోని భవనాలను నిర్మించి ఉపాధి హామీ నిధుల్ని దుర్వినియోగం చేశారు. ఆ భవనాల కాంట్రాక్టుల్ని తీసుకుని వైసీపీ నేతలు సంపాదించుకున్నారు. గ్రామాల్లో అసలు రోడ్లే వేయలేదు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సమస్యలు ఉన్నాయి. అన్నింటినీ గ్రామ సభల ద్వారా పరిష్కరించడం .. ఇప్పటికిప్పుడు సాధ్యం కాకపోవచు కానీ ఆ సమస్యల పరిష్కారానికి ఓ మార్గం అంటూ ఈ గ్రామసభల ద్వారా ఏర్పడుతుంది. ప్రజలు కోరుకునేది కూడా ఇదే. పవన్ కల్యాణ్ ఆ మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నారు. పంచాయతీరాజ్ శాఖలో పవన్ మార్క్ ప్రారంభమయిందని అనుకోవచ్చు.

# కాంగ్రెస్‌కు మరో 25 సీట్లు వస్తే రాహుల్ ప్రధాని అయ్యేవారు  ఖర్గే



పార్లమెంటు ఎన్నికల ఫలితాల్లో కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి మరో 25 స్థానాలు వచ్చి ఉంటే, రాహుల్‌గాంధీ ప్రధాని అయ్యేవారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. జమ్మూలో గురువారం పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఫలితాలు ప్రతికూలంగా వచ్చినా ప్రధాని మోదీ అహంకారం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. కశ్మీర్‌కు రాష్ట్ర హోదా తొలగించి, ఏ ఎన్నికలు నిర్వహించకపోవడంతో ఇక్కడున్న లెఫ్టినెంట్ గవర్నర్ ఓ మహారాజులా మారారని ఖర్గే ధ్వజమెత్తారు. ఒక నియంత సంపూర్ణ మెజార్టీతో కేంద్రంలో మళ్లీ అధికారంలోకి రాకుండా అడ్డుకోవడమే ఇండియా కూటమి సాధించిన అతిపెద్ద విజయంగా పేర్కొన్నారు. కశ్మీర్‌తో తనది రక్తసంబంధమని చెప్పిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ.. శ్రీనగర్‌లో ఓ హోటలుకు వెళితే జమ్మూకశ్మీర్ ప్రజలంటే మీకు ఇష్టమా? అని ఓ వ్యక్తి అడిగిన ప్రశ్న చికాకు కలిగించిందన్నారు. "నాకు ఇక్కడి ప్రజలంటే ఇష్టం లేదు.. ప్రేమ ఉంది" అని తాను బదులిచ్చినట్లు తెలిపారు. మోదీ బాడీలాంగ్వేజీ మారింది : రాహుల్‌పార్లమెంటు ఎన్నికల ఫలితాల తర్వాత ప్రధాని మోదీ బాడీలాంగ్వేజీ, ఆత్మవిశ్వాసంలో గణనీయమైన మార్పు వచ్చిందని రాహుల్‌గాంధీ తెలిపారు. రాజ్యాంగానికి మోదీ తల వంచేలా చేయడం కాంగ్రెస్ కార్యకర్తల ఘనతే అన్నారు. శ్రీనగర్‌లో పార్టీ నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తన కుటుంబం ఈ ప్రాంతం నుంచే వచ్చిందని, జమ్మూకశ్మీర్ ప్రజల తరఫున దిల్లీలో ఓ సిపాయిలా నిలబడతానన్నారు. "పార్టీకి కష్టకాలంలో కొందరు జెండా కింద పడేసి పారిపోయారు. కార్యకర్తలు మాత్రం నిలబడి బుల్లెట్లు, దాడులు ఎదుర్కొన్నారు" అని కాంగ్రెస్ మాజీ నేత గులాం నబీ ఆజాద్ పేరెత్తకుండా రాహుల్ వ్యాఖ్యలు చేశారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించడమే కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి ప్రాధాన్యమని స్పష్టం చేశారు.

# వైకాపాలో మార్పులు.. చేర్పులు

రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా శ్రీకాంత్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డిటెక్కలిలో దువ్వాడ ఔట్.. పేరాడకు బాధ్యతలుఈనాడు, అమరావతి: ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత వైకాపాలో ఇప్పుడు కొన్ని మార్పులు..చేర్పులకు ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ సిద్ధమయ్యారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి(రాయచోటి), మాజీ ఎమ్మెల్సీ వేంపల్లి సతీష్‌రెడ్డి(పులివెందుల), మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి(చంద్రగిరి) గురువారం నియమితులయ్యారు. వీరికి రాష్ట్రస్థాయిలో కొన్ని జిల్లాల పార్టీ సమన్వయ బాధ్యతలను అప్పగించనున్నారు. వీటితోపాటు మరికొన్ని మార్పుల వివరాలను వైకాపా కేంద్ర కార్యాలయం గురువారం రాత్రి ప్రకటించింది. పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్ష పదవికి, పార్టీకి ఇటీవలే ఆళ్ల నాని రాజీనామా చేశారు. దీంతో ఏలూరు జిల్లా అధ్యక్ష పదవిని కైకలూరు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావుకు అప్పగించారు. టెక్కలి నియోజకవర్గ పార్టీ బాధ్యుడిగా ఉన్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌పై వేటు వేశారు. ఆ నియోజకవర్గ బాధ్యతను పేరాడ తిలక్‌కు అప్పగించారు. కొంతకాలంగా శ్రీనివాస్ కుటుంబ వ్యవహారం రచ్చకెక్కిన సంగతి తెలిసిందే. యువజన విభాగం- రాష్ట్ర అధ్యక్షుడిగా జక్కంపూడి రాజా, బీసీ విభాగానికి ఎమ్మెల్సీ రమేశ్‌యాదవ్, ఎస్సీ విభాగం- మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు, చేనేత విభాగం- గంజి చిరంజీవి, విద్యార్థి విభాగానికి పానుగంటి చైతన్యను నియమించారు.

# కర్నూలు ఆర్టీసీ బస్టాండ్‌లో బంగారు గొలుసుల చోరీ కేసు ఛేదన

ఇద్దరు మహిళలు అరెస్ట్.. 6.5 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం

కర్నూలు నాల్గవ పట్టణ సీఐ విక్రమసింహా వెల్లడి



కర్నూలు క్రైమ్, జూలై 11, (సీమకిరణం న్యూస్): కర్నూలు ఆర్టీసీ బస్టాండ్‌లో జరిగిన రెండు బంగారు గొలుసుల చోరీ కేసులను కర్నూలు నాల్గవ పట్టణ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఇద్దరు మహిళలను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి సుమారు 6.5 తులాల బరువున్న రెండు బంగారు గొలుసులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 11న గిద్దలూరుకు వెళ్లేందుకు కర్నూలు బస్‌స్టాండ్‌లో బస్సు కోసం వేచి ఉన్న ఓ మహిళ మెడలోని బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. అదే విధంగా పెద్దపాడుకు చెందిన ఓ బ్యాంకు ఉద్యోగిని విధులకు వెళ్లేందుకు బస్‌స్టాండ్‌లో వేచి ఉన్న సమయంలో ఆమె మెడలోని బంగారు గొలుసును కూడా దొంగిలించారు. బాధితుల ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బస్‌స్టేషన్ పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించగా, చోరీలకు పాల్పడిన వారు తమిళనాడు రాష్ట్రం జోలార్పే టకు చెందిన భాగ్య, హన్నమ్మలుగా గుర్తించారు. నిందితులు బెంగళూరు, కుప్పం ప్రాంతాల్లో సంచరిస్తున్నారనే సమాచారం మేరకు కర్నూలు నాల్గవ పట్టణ సీఐ విక్రమసింహా ఆధ్వర్యంలో ఎస్ఐ శరత్ కుమార్, పోలీసు సిబ్బంది సుబ్బరాయుడు, మురళి ప్రత్యేక బృందంగా కుప్పం వెళ్లారు. ప్యాలెస్ రోడ్ ప్రాంతంలో నిందితులు భాగ్య, హన్నమ్మలను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి చోరీకి గురైన సుమారు 6.5 తులాల బరువున్న రెండు బంగారు గొలుసులను స్వాధీనం చేసుకున్నట్లు కర్నూలు నాల్గవ పట్టణ సీఐ విక్రమసింహా తెలిపారు.

# 14 గంటల తర్వాత ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేశారు? సుప్రీం కోర్టు సీరియస్!

కోల్‌కతాలో డాక్టర్ అత్యాచారం, హత్య కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని తీవ్రంగా మందలించింది. 14 గంటల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు కావడానికి కారణమేమిటని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. కాలేజీ ప్రిన్సిపాల్ నేరుగా వచ్చి చర్యలు తీసుకోవాల్సి ఉందని, 30 ఏళ్లలో ఇలాంటి కేసు చూడలేదని సుప్రీం కోర్టు ఎవరిని కాపాడుతోంది. ఈ కేసును వైట్‌వాష్ చేసేందుకు ప్రయత్నించారని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. విచారణ నిబంధనలను పట్టించుకోలేదు. ఘటనను కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో ఆసుపత్రి పాలకవర్గంపై ఎందుకు చర్యలు తీసుకోలేదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ప్రశ్నించారు. కోల్‌కతాలోని ఓ ఆసుపత్రిలో మహిళా వైద్యురాలిపై అత్యాచారం-హత్య ఘటనపై దర్యాప్తునకు సంబంధించి సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) సుప్రీంకోర్టులో స్టేటస్ రిపోర్టును సమర్పించింది . ఈ ఘటన దేశవ్యాప్తంగా వైద్యుల సమ్మెకు దారి తీసింది. భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారిస్తోంది. దేశం మరో అత్యాచారం కేసు కోసం వేచి ఉండదని, వైద్యులు తిరిగి విధుల్లోకి రావాలని విజ్ఞప్తి చేసింది. ఆసుపత్రులలో వారి భద్రతకు భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఇందు కోసం నేషనల్ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. కేసు డైరీ హార్డ్ కాపీని సుప్రీంకోర్టు కోరింది. ఈ కేసులో తదుపరి విచారణ సెప్టెంబర్ 5న జరగనుంది. విచారణ సందర్భంగా, బెంగాల్ ప్రభుత్వ న్యాయవాది కపిల్ సిబల్, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మధ్య వాదోపవాదాలు జరిగాయి. మా నాయకులకు వ్యతిరేకంగా మాట్లాడే వారి వేళ్లు నరికేస్తానని బెంగాల్ మంత్రి ఒకరు చెబుతున్నారని సొలిసిటర్ జనరల్ కోర్టుకు నివేదించారు. దీనిపై న్యాయవాది కపిల్ సిబల్ మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతలు కూడా కాల్పులు జరపాలని మాట్లాడుతున్నారని అన్నారు. ఇరువురి వాదనలు విన్న తర్వాత, అన్ని రకాల చర్యల నుంచి రక్షణ కల్పిస్తామని, మీరు తిరిగి విధుల్లో చేరాలని సీజేఐ డీవై చంద్రచూడ్ వైద్యులకు విజ్ఞప్తి చేశారు. "న్యాయం, వైద్యం ఆపలేం. మనం కూడా పని వదిలేసి సుప్రీంకోర్టు బయట కూర్చుంటామా? డాక్టర్లు 13 రోజులుగా పని చేయడం లేదు. ఇది సరికాదు. దూర ప్రాంతాల నుంచి రోగులు వస్తుంటారు. వారి ప్రాణాలను కాపాడాల్సి బాధ్యత వైద్యులపై ఉంది" అని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ అన్నారు.

# హైదరాబాద్ పునర్నిర్మాత రేవంత్ !



కోటిన్నర మంది ప్రజల్ని కడుపులో పెట్టుకుని పోషిస్తున్న నగరం. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న సగం కుటుంబాలకు ఆసరాగా ఉంటున్న నగరం. ఈ నగరం ఎంత బాగుంటే మన రాష్ట్రం ..పొరుగు రాష్ట్రాలు.. తెలుగు ప్రజలు అందరూ బాగుంటారు. ఇక్కడున్న వారికి హైదరాబాద్ చరిత్ర అక్కర్లేదు. భవిష్యత్ మాత్రమే కావాలి. అందమైన హైదరాబాద్.. ఆరోగ్యకరమైన హైదరాబాద్.. ప్రశాంతమైన హైదరాబాద్ కోరుకుంటారు. వర్షం వస్తే మనిగిపోనిది.. విపత్తులొస్తే కడుపులో దాచుకునేది తమ నగరం అని గట్టిగా చెప్పుకోవాలనుకుంటారు. కానీ దురదృష్టవశాత్తూ హైదరాబాద్ సిటీ పెరుగుతున్న కొద్దీ సమస్యలు రెట్టింపు అవుతున్నాయి. స్వార్థ పరుల చేతిలో చిక్కి హైదరాబాద్ విలవిల్లాడుతోంది. ఓ వైపు అభివృద్ధి సూచికలు బలంగా కనిపిస్తున్నాయి.. అదే సమయంలో చేసిన తప్పులూ వెంటాడుతున్నాయి. ఐదేళ్లు.. పదేళ్లుగా చేసిన తప్పులు కాదు.. మూడు, నాలుగు దశాబ్దాలుగా చేస్తున్న తప్పులు ఇప్పుడు హైదరాబాద్‌ను వెంటాడుతున్నారు. ఆ తప్పులు సరిదిద్దడం అంత తేలిక కాదు. కానీ సీఎం రేవంత్ రెడ్డి ఆ బాధ్యత తీసుకున్నారు. ఆయనకు తెలుసు%ఔ% ఈ ఆ పని అంత సులువైనది.. తేలికైనది కాదని.. ముళ్ల బాటేనని క్లారిటీ ఉంది. అయినా సరే సురక్షిత హైదరాబాద్ కోసం ఆయన మహా యజ్ఞమే ప్రారంభించారు. ఇప్పుడు చూపిస్తున్న పట్టుదలే యజ్ఞం పూర్తయ్యేదాకా కొనసాగించాలి, ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా భరించాలి. అప్పుడే ఆయన పేరు చరిత్రలో నిలిచిపోతుంది.

## అభాగ్య నగరాన్ని మళ్లీ భాగ్యనగరంగా మార్చే ప్రయత్నం

హైదరాబాద్‌ను ప్రపంచంలోనే కీలకమైన నగరంగా రూపుదిద్దాలని రేవంత్ పదవి చేపట్టిన మొదటి రోజు నుంచి ప్రయత్నిస్తున్నారు. లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసి మూసీని సుందరీకరించడానికి ప్రణాళికలు వేశారు. హైదరాబాద్‌లో ప్రతి మూలకు మెట్రో వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. అంతకు ముంచి ఫోర్త్ సిటీని కూడా సిద్ధం చేస్తున్నారు. అత్యంత ప్రణళికా బద్ధంగా ఎవరూ ఊహించని విధంగా.. సైబరాబాద్ ను మించిన సిటీగా దాన్ని తీర్చిదిద్దాలనుకుంటున్నారు. రేవంత్ రెడ్డి ఇవన్నీ చేయడానికి కారణం.. పరిపాలనలో.. అభివృద్ధిలో తనదైన ముద్ర వేయాలన్న సంకల్పమే. అయితే ఇవననీ అభివృద్ధి పనులు. ఎవరు అధికారంలో వారు అవన్నీ తామే చేశామని చెప్పుకుంటారు. ఇవాళ రేవంత్ అంతా చేసినా పదేళ్ల తర్వాత ఆయన అధికారం కోల్పోతే తర్వాత వచ్చే పార్టీ అంతా తామే చేశామని చెప్పుకుంటుంది. కావాలంటే పేర్లు కూడా మార్చేసుకుంటారు. కానీ ప్రజల్లో పడే ముద్ర కీలకం. అలాంటి ముద్ర పడాలంటే%ఔ% ముందు రేవంత్ రెడ్డి తాను చేపట్టిన హైదరాబాద్ తప్పుల్ని కరెక్ట్ చేసే పనిని చిత్తశుద్ధితో కొనసాగించారు. హైడ్రా పేరుతో తానే చైర్మన్ గా చేసిన వ్యవస్థకు రంగనాథ్ లాంటి ఐపీఎస్ ఆఫీసర్‌ను నియమించారు. ఇప్పటికీ పూర్తి స్థాయిలో వ్యవస్థ ఏర్పాటు కాలేదు కానీ.. హైడ్రా పవర్ ఏంటో రంగనాథ్ చూపించారు. చెరువు శిఖం భూముల్ని కబ్జా చేసిన వారందరికీ దడ పుట్టించారు.

## ఆరంభశూరత్వం కాదని ప్రజలకు నమ్మకం

చెరువుల్ని కబ్జా చేయడం అనే రోగం.. హైదరాబాద్‌లో రియల్ భూమ్ ప్రారంభమైనప్పటి నుంచి ఊపందుకుంది. హైడ్రా కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన తరవాత రంగనాథ్ నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ కు 44 ఏళ్ల కిందట చెరువు పరిస్థితిపై నివేదిక అడిగారు. వారు ఇచ్చిన నివేదిక ప్రకారం 44 ఏండ్లలో చాలా చెరువులు కనుమరుగయ్యాయి. ఇందులో అనేక చెరువులు 60 శాతం, 80 శాతం, కొన్ని చోట్ల వందకు వంద శాతం కబ్జాలకు గురయ్యాయి. ఈ చెరువుల్లో మొదటి దశలో భాగంగా అక్రమ కట్టడాలను అడ్డుకోవాలని హైడ్రా నిర్ణయించింది. రెండో దశలో భవనాలు నిర్మించిన వారిపై చర్యలు తీసుకుని కన్ స్ట్రక్షన్స్ అనుమతులు నిరాకరించడం.. పనులు ఆపేయడం చేశారు. మూడో దశలో చెరువుల పూడిక తీసి వాన నీటిని మళ్లించి పునరుజ్జీవం కల్పిస్తారు. రంగనాథ్ లక్ష్యాల ప్రకారం చూస్తే%ఔ% ఎంతో ఉన్నతంగా ఉంది. అందుకే ప్రజలు సంపూర్ణంగా మద్దతు పలుకుతున్నారు. ఇటీవలి కాలంలో ఓ ప్రభుత్వం చేస్తున్న కరెక్షన్ కు ప్రజలు ఇంత పూర్తి స్థాయిలో మద్దతు పలకడం ఇదే మొదటి సారి. రాజకీయ పార్టీలు.. రాజకీయ నేతలు ప్రతి అడుగుకూ అడ్డం పడతారు.. అది బహిరంగ రహస్యం. ఇప్పటికే పార్టీ ఫిరాయించి వచ్చిన దానం నాగేందర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆక్రమణల తొలగింపును ఆయన అడ్డుకున్నారు. అయితే అధికారులు పట్టించుకోలేదు. దానం పై కేసు పెట్టారు. ఈ ఘటన తర్వాతా రేవంత్ రెడ్డిపై ప్రజలకు మరింత నమ్మకం పెరిగింది.

## సొంత కుటుంబం, సొంత పార్టీ ఒత్తిళ్లకూ తలొగ్గకపోతేనే ఫలితం

హైడ్రాకు పూర్తి వ్యవస్థ ఇంకా ఏర్పడలేదు. రేవంత్ ఉన్న పట్టుదల ప్రకారం.. హైడ్రాకు ఉన్న విస్తృతి ప్రకారం ప్రత్యేకంగా నిధులు కల్పించడంతో పాటు మూడు వేల మంది అధికారులు, సిబ్బందిని కేటాయించాలన్న ఆలోచనలో రేవంత్ రెడ్డి ఉన్నారు. ఇప్పటికే దీనిపై ఆయన రంగనాథ్‌తో కలిసి కసరత్తు కూడా చేస్తున్నారు. గొప్ప సంకల్పంతో హైడ్రాను ఏర్పాటు చేసిన సిఎం రేవంత్ రెడ్డిపై, ఒత్తిళ్లకు తలొగ్గక నిష్పక్షపాతంగా, సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్న కమిషనర్ రంగనాథ్‌లపై సహజంగానే కొన్ని వర్గాల్లో వ్యతిరేకత కనిపిస్తోంది. ట్రాన్స్ ఫర్ అయిపోతారని చాలా మంది బెదిరిస్తున్నారు. అదే సమయంలో హైడ్రా సంస్థ అనతికాలంలోనే కబ్జాకోరులకు కంటి మీద కునుకు లేకుండా చేసింది. ఉస్మాన్ సాగర్ పరిధి బఫర్ జోన్‌లో ఓరో స్పోర్ట్ విలేజీలో గ్రీన్ కో సంస్థ అక్రమంగా నిర్మించిన 20 అక్రమ కట్టడాలను హైడ్రా కూల్చివేసింది. గ్రీన్ కో కు ఉన్న పలుకుబడి అంతా ఇంతా కాదు. ముఖ్యమంత్రిగా వ్యక్తిగత రాగద్వేషాలకు అతీతంగా హైడ్రాకు సంపూర్ణ అధికారులతో ఎవరిపైనా ఆపేక్ష చూపించకుండా.. తన పని తాను చేసుకునే అవకాశం కల్పిస్తే%ఔ% రేవంత్ రెడ్డి పరిపాలనా పరంగా అద్భుతమైన ముందడుగు వేసినట్లే అనుకోవచ్చు. హైడ్రా విషయంలో రేవంత్ రెడ్డి ఎదుర్కొనే మొదటి సవాల్ రాజకీయ పరమైనదే. పార్టీలు మారి వచ్చిన దానం నాగేందర్, అరికెపూడి గాంధీ లాంటి శాసన సభ్యులు హైడ్రా సంస్థ పని తీరుపై బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. కొంతమంది అధికార పార్టీ నేతలు ఏకంగా హైడ్రా సంస్థ ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఆ సంస్థ ను రద్దు చేయమని నేరుగానే డిమాండ్ చేస్తున్నారు. అంతా రేవంత్ రెడ్డి కనుసన్నల్లోనే జరుగుతోందని తెలిసిన తరవాత కూడా వారు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారంటే%ఔ% తిరుగుబాటుకు సిద్ధమన సంకేతాలు పంపినట్లే. చాలా మంది రాజకీయ నేతలకు ఏ పార్టీ అధికారంలో ఉన్నా వారి పార్టీనే. ఎందుకంటే.. వారి పని ఈ అక్రమాలను .. కబ్జాలను కాపాడుకోవడమే. అందుకే అధికార పార్టీ ప్రజాప్రతినిధుల నుండి హైడ్రా సంస్థ తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొంటుంది. . పరిమితంగా అధికారాలు ఉండడంతో ప్రజా ప్రతినిదులు, కబ్జాకోరుల ఒత్తిడితో హైడ్రా సంస్థ అధికారులు ఉక్కిరిబిక్కిరి అయ్యే పరిస్థితి రాకుండా చూడాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డి మీదనే ఉంది. హైడ్రా సంస్థకు ప్రత్యేక చట్టం తేవడంతో పాటు ప్రత్యేక అధికారాలు కల్పించడం లేదా స్వయం ప్రతిపత్తి కల్పించినప్పుడే హైడ్రా నిర్భయంగా తమ బాధ్యతలు నిర్వహించగలరు. ఇలా నిధులు, విధులు, పవర్స్ కల్పించడం రేవంత్ రెడ్డి ఎదుర్కోనున్నరెండో సవాల్. దశాబ్దాల తప్పుల్ని ఒక్క సారే సరి చేయడం సాధ్యం కాదు కానీ !నిజానికి దశాబ్దాల పాటు జరిగిన తప్పుల్ని ఇలా బుల్ డోజర్లతో వెళ్లి కరెక్ట్ చేయడం సాధ్యమయ్యే పని కాదు. 44 ఏళ్ల క్రితం చెరువుల్ని ఇప్పుడు మళ్లీ యథాతథ స్థితికి తీసుకు రావాలంటే వేళ ఇళ్లను పడగొట్టాల్సి ఉంటుంది. కొన్ని వేల కుటుంబాలు రోడ్డున పడతాయి. వాటిని అమ్ముకున్న బిల్డర్లు బాగానే ఉంటారు. కొనుక్కున్న వారు మాత్రమే బాధితులు అవుతారు. అందుకే ఈ విషయంలో హైడ్రా వాస్తవిక దృక్పథంతో ముందుకు వెళ్లాల్సి ఉంది. ఎప్పుడే పదిహేను.. ఇరవై ఏళ్ల కిందట కట్టుకుంటే ఇప్పుడు అక్రమ కట్టడాలు అని కూల్చివేస్తమంటే ఎలా అని హైకోర్టుకూడా ప్రశ్నించింది. ఇన్నేళ్ల పాటు ఎవరూ పట్టించుకోకుండా.. ఇప్పుడు ఒక్క సారే వచ్చి కూల్చేస్తామంటే అది న్యాయసమ్మతం కూడా కాదు. అందుకే .. హైడ్రా.. కూల్చివేతల విషయంలో.. చెరువులని కాపాడే విషయంలో ఓ ప్రత్యేకమైన విధానాన్న అమలు చేసుకుని దానికి తగ్గట్లుగా వ్యవహరించాల్సి ఉంది. దళాబ్దాల పాటు చేసిన తప్పుల్ని ఇప్పటికిప్పుడు సరిదిద్దాలనుకోవడం కూడా అసాధారణమే. ఎన్నో అంశాలు ముడిపడి ఉంటాయి. ఈ విషయంలో గత పదేళ్ల కాలాన్ని టార్గెట్ గా పెట్టుకుని.. బఫర్ జోన్లు.. శిఖం భూముల్ని మొత్తం క్లియర్ చేస్తే చాలా వరకూ సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. ఈ విషయంలో రేవంత్ రెడ్డి కుటుంబీకులు బాధితులు అయినా సరే%ఔ% వదిలి పెట్టకుండా ముందుకు సాగితే అనుకున్న లక్ష్యం సిద్ధిస్తుంది.

## ఎన్ని కష్టాలెదురైనా పని పూర్తి చేస్తే హైదరాబాద్ చరిత్రలో రేవంత్‌కు ప్రత్యేక స్థానం !

సాధారణంగా ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఇలాంటి డ్రైవ్‌లు జరుగుతూ ఉంటాయి. మొదట్లో బుల్ డోజర్లకు చాలా పని పడుతుంది. తర్వాత అందరూ రాజీ పడిపోతారు. రేవంత్ రెడ్డి విషయంలో మాత్రం ప్రజలు అలా అనుకోవడం లేదు. ఆయన హైదరాబాద్‌కు ఏదో చేయాలని తపన పడుతున్నారని గట్టిగా నమ్ముతున్నారు. ఆయన వచ్చే ఐదేళ్ల కాలంలో అభివృద్ధి చేయకపోయినా పర్వాలేదు చెరువులు.. నాలా కబ్జాల నుంచి బయటపడేలా చేసి.. వానొచ్చినా.. వరదొచ్చినా ఏమీ మునగకుండా.. వచ్చిన నీరు వచ్చినట్లుగా కాలువల ద్వారా బయటకు వెళ్లిపోయే మార్గాన్ని సిద్ధం చేస్తే చాలు . ప్రజలు రేవంత్ రెడ్డిని నెత్త మీద పెట్టుకుంటారు. అయితే ఇది చిన్న విషయం కాదు.. ఇంకా చెప్పాలంటే అసాధారణమైన విషయం. రేవంత్ రెడ్డి మిగతా సీఎంల మాదిరిగా కాదని.. ఆసాధారణమైన పనులు చేయగల సీఎం అని.. నిరూపించుకుంటారని ఆశిద్దాం. ఈ క్రమంలో ఆయనకు ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కోవచ్చు.. కానీ ప్రజలు ఆయన చిత్తశుద్ధిని నమ్మినంత కాలం ఆయన వెంటే ఉంటారు. ప్రజలు అంచనా వేసిన దాంట్లో సగం చేసినా ఆయనను%ఔ% హైదరాబాద్ పునర్నిర్మాణ నేతగా గుర్తుంచుకుంటార్ను. అందులో సందేహమే ఉండదు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com